ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
3
శనివారం 2 నవంబరు 2024

రూ.50వేలు కొట్టు.. బెల్టుషాపు పట్టు



- మద్యం వ్యాపారుల ఆఫర్
- పోటీ పడుతున్న నిర్వాహకులు
- పల్లెల్లో వెలుస్తున్న బెల్టుషాపులు

5

ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ

జమ్మలమడుగు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీని శుక్రవారం జమ్మలమడుగు పట్టణంలోని నానుబాల యల్లప్ప ఫంక్షన్ హాలులో ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా ఇన్‌చార్జి కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డుదారులందరికి దీపావళి కానుకగా మహిళల కోసం దీపం-2 పథకాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. దీనిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీడీపీ ఇన్‌చార్జి భూపేశ్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సూపర్-6 పథకాల్లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమం హాజరైన మహిళలకు అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 140 రోజులు దాటిందని, రాష్ట్రం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తోందన్నారు. నిబంధనల ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరు గ్యాస్ సిలిండర్లను వినియోగించుకోవాలన్నారు. అనంతరం జమ్మలమడుగు పట్టణంలో లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్‌ను, వృద్ధాప్య పింఛన్ డబ్బులను వీరు అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామిరెడ్డి, తహశీల్దారు శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో సైదున్నీసా, కౌన్సిలర్ బాణా శివరామలింగారెడ్డి, చదిపిరాళ్ల అరుణమ్మ, దేవగుడి యూత్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, గోనా పురుషోత్తంరెడ్డి, పోలీస్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగులో ఇంటివద్దకు వెళ్లి ఉచిత గ్యాస్ సిలిండర్‌ను, వృద్ధాప్య పింఛన్ అందజేస్తున్న ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్, ఎమ్మెల్యే ఆది, భూపేశ్‌రెడ్డి

తవ్వుకో.. అమ్ముకో

- అనుమతులు లేకుండా ముగ్గురాయి తవ్వకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- పట్టించుకోని అధికారులు

జగన్ హయాంలో సహజ వనరులను ఇష్టారాజ్యంగా దోచేశారు. ల్యాండ్, శాండ్, మైనింగ్ ఇలా ఒకటేంటి.. పంచభూతాల్లోని గాలిని తప్ప అన్నీ దోచుకున్నారు. ఎన్నికల్లో జనం కూడా జగన్ అండ్ కోకు గుణపాఠం చెప్పారు. వైసీపీ ఘోర ఓటమిని ఒక పాఠంలా తీసుకోవలసిన టీడీపీ నేతలు వారి అక్రమ సంపాదనే లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. జిల్లాలో ముగ్గురాయి తవ్వకాలు ఇష్టారాజ్యంగా సాగుతున్నాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటికీ.. దందాలకు అడ్డుకట్ట పడడం లేదు. అధికారమున్నది అడ్డగోలు సంపాదనకే అనే విధంగా కొందరు టీడీపీ నేతలు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండిపడుతోంది. వైసీపీ హయాంలో అక్రమాలను చూసీచూడనట్టు వదిలేయడం అలవాటు చేసుకున్న అధికారులు.. కూటమి హయాంలోనూ అదే మంత్రం పఠిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



ముగ్గురాళ్ల తవ్వకాల కోసం డబ్బాలో ఉంచిన జిలెటిన్‌స్టిక్స్

(కడప-ఆంధ్రజ్యోతి): ఒకసారి అధికారంలోకి వస్తే 30 ఏళ్లు అధికారంలో ఉంటామని జగన్ పదే పదే చెప్పేవారు. జనరంజక పాలన సాగించని జగన్‌కు ఐదేళ్లకే దిమ్మ తిరిగే షాక్ ఇచ్చారు. దీనిని చూసినా కూటమి నేతలు ఏమాత్రం జంకడం లేదు. వైసీపీ హయాంలో అడ్డగోలుగా ఇసుక, మట్టి, గ్రావెల్ ఇతర దందాలకు పాల్పడిన బ్యాచ్‌లో చాలామంది ఎన్నికల ముందు టీడీపీలో చేరారు. ఆ బ్యాచ్ ఇప్పుడు కూడా సేమ్ టు సేమ్ అనేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి దాకా అనుమతి లేకుండానే ఇసుక తవ్వకాలు, గ్రావెల్, మట్టి మాఫియాకు పాల్పడ్డారు.. ఇప్పుడు వీఎన్‌పల్లె టీడీపీ నేతలు ఏకంగా అనుమతి లేకుండా బ్లాస్టింగ్ చేయడంతో పాటు ముగ్గురాయి తవ్వుకుని రోజూ లక్షలు దోచేస్తున్నారు. అటు ప్రభుత్వానికి రాయల్టీ కట్టకుండా స్థానికులు వద్దు వద్దు అని మొత్తుకున్నా లెక్కచేయకుండా తగ్గేదేలే అంటూ తవ్వుకుంటూ అమ్మకాలు సాగిస్తున్నారు. వీరపునాయునిపల్లె మండలం యు.రాజుపాలెంలో విలువైన ముగ్గురాయి నిక్షేపాలున్నాయి. ఇక్కడ కొందరికి మాత్రమే తవ్వకాలకు అనుమతులున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారమే తవ్వుకుని ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించాల్సి ఉంది. ఒక పరిమితి మేరకే పేలుడు పదార్థాలను వినియోగించాలి. ఇవన్నీ కూడా అధికారికంగా మాత్రమే చేయాలి.

టీడీపీనా మజాకానా

కూటమి ప్రభుత్వం అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చాక గతంలో ఎన్నడూ లేని ఒక జబ్బు టీడీపీకి పట్టుకుంది. కేవలం డబ్బు సంపాదనే టార్గెట్‌గా పెట్టుకుని అధికారం మాటున అడ్డగోలు పనులకు శ్రీకారం చుట్టారంటారు. యు.రాజుపాలెం సర్వే నెం.329, మరికొన్ని సర్వేనెంబర్లలో అనుమతులు లేకుండానే పట్టపగలు ముగ్గురాయిని తవ్వేసి రోజూ లక్షలాది రూపాయలు సంపాదించడం గమనార్హం. ఎన్నికల ముందు వైసీపీ నుంచి వచ్చిన ఓ బ్యాచ్ ఆరుగురోజులుగా ఇష్టారాజ్యంగా అడ్డగోలుగా తవ్వేసుకుంటున్నారు. రోజూ సుమారు 30 టన్నుల పైగానే ముగ్గురాయిని తవ్వేస్తున్నట్లు చెబుతున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న ముగ్గురాయిని క్వాలిటీ బట్టి టన్ను రూ.15వేల నుంచి రూ.23వేల వరకు అమ్ముకుంటున్నారు.

అధికార యంత్రాంగం వత్తాసు

యు.రాజుపాలెంలో పట్టపగలే యంత్రాలు, పేలుడు పదార్థాలు పెట్టి ముగ్గురాయి తవ్వుతున్నా అక్కడి అధికారులు ఏదో సినిమాలో చెప్పినట్లు చెడు చూడం, చెడు వినం, చెడు మాట్లాడం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అక్కడ రెవెన్యూ, పోలీసు వారు కళ్లుఉండి కబోదిలా.. పేలుడు శబ్దం వస్తున్నా చెవిటి వారిగా తయారయ్యారనే విమర్శలున్నాయి. అధికారుల వత్తాసుతోనే ఇది జరుగుతోందనే ఆరోపణలూ ఉన్నాయి. జిలెటిన్‌స్టిక్స్‌ను అనుమతి ఉన్న క్వారీల్లో మాత్రమే ఉపయోగించాలని, అదీ నిపుణులతో పేల్చాలని నిబంధనలు ఉన్నాయి. అయితే ఇక్కడ అడ్డగోలుగా తవ్వకాలు చేస్తు న్నారు. అసలు యు.రాజుపాలెంలో అనుమతి లేకుండా జిలెటిన్‌స్టిక్స్ పేలుస్తున్నారు. అసలు అవి ఎక్కడ నుంచి సరఫరా అవుతున్నాయి అనేది కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. పేలుడు వల్ల స్థానికుల ఇళ్లు దెబ్బతిం టున్నా అధికారుల్లో స్పందన లేకపోవడం గమనార్హం. వేముల మండలంలో ఓ వీఆర్‌ఏ ఇంటిముందు నిద్రిస్తుండగా ఆయన మంచం కింద ఇటీవల జిలెటిన్‌స్టిక్స్ పెట్టి హత్య చేశా రు. అవి యురాజుపాలెం నుంచే సప్లై అయ్యా యనే చర్చ సాగుతోంది. ప్రభుత్వానికి పైసా కట్టకుండా అడ్డగోలుగా ముగ్గురాయి దోచేయడం చూసి పలువురు ఔరా అంటున్నారు. ఇప్పటికైనా వీటిపై అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



యు.రాజుపాలెంలో అడ్డగోలుగా భారీ క్రేన్‌తో ముగ్గురాళ్ల తవ్వకాలు



భూగర్భంలోంచి తీసిన ముగ్గురాళ్లు

ముగిసిన జగన్ పర్యటన

- హెలికాప్టర్‌లో బెంగళూరుకు

పులివెందుల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల పులివెందుల పర్యటన ముగిసింది. మంగళవారం బెంగళూరు నుంచి ఇడుపులపాయకు వచ్చిన జగన్ అక్కడ నుంచి అదేరోజు సాయంత్రం పులివెందులకు చేరుకున్నారు. మంగళవారం సాయంత్రం, బుధవారం పూర్తిగా ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. గురువారం తెల్లవారుజామున 5.50గంటలకు పులివెందుల నుంచి ఇడుపులపాయకు వెళ్లారు. అక్కడి నుంచి 7.30గంటల ప్రాంతంలో హెలికాప్టర్ ద్వారా జగన్ బెంగళూరుకు వెళ్లారు. జగన్ రెండురోజులు ప్రజలతోనే గడిపారు. మూడవ రోజు ఉదయం ఆయన బెంగళూరుకు వెళ్లారు. నాయకులతో పాటు ప్రజాప్రతినిధులను, ప్రజలతోను, కార్యకర్తలతోను మమేకమయ్యారు. అలాగే వేంపల్లె, పులివెందులలో పలువురి ఇళ్లకు వెళ్లి పలకరింపులు, ఆశీర్వాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు, మంత్రులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదులో అలసత్వం ఎందుకు?

- హెచ్‌ఎంలు, కరస్పాండెంట్లను ప్రశ్నించిన డీఈఓ



పులివెందుల ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలలో విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న డీఈఓ మీనాక్షి

పులివెందుల రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఫార్మాటివ్ అసెస్‌మెంట్-1 (ఎఫ్‌ఏ-1) పరీక్షలు పూర్తి అయిపోయాయి, మార్కులు వచ్చాయి ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచడంలో ఎందుకు అలసత్వం ప్రదర్శిస్తున్నారంటూ డీఈవో మీనాక్షి ప్రశ్నించారు. ఆన్‌లైన్ నమోదు కాకపోవడంతో 36వ ర్యాంకులో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం పులివెందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత (మెయిన్) పాఠశాలను డీఈఓ తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఇష్టానుసారం హెయిర్‌స్టైల్స్ ఉండరాదని, పద్ధతిగా యూనిఫాం, షూస్ ధరించాలని సూచించారు. సెల్‌ఫోన్‌ల జోలికి వెళ్లకుండా పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం బాగుంటోందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లతో సమావేశం అయ్యారు. ప్రైవేట్ పాఠశాలల్లో తగినంత సిబ్బంది ఉంటారు, అయినప్పటికి ఎఫ్‌ఏ-1 వివరాలు నమోదు చేయలేదన్నారు. త్వరలో ఎఫ్‌ఏ-2 పరీక్షలు దగ్గరపడుతున్నాయని, ఈ ప్రక్రియను వేగవంతం చేసి శనివారం ఉదయానికంతా 50శాతం పూర్తికావాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు ప్రక్రియ దాదాపు పూర్తవుతోందన్నారు. మిగిలినవి త్వరగా పూర్తిచేయాలన్నారు. విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్) ఐడీ ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఆధార్‌కార్డు బేస్ మీద అపార్ ఐడీ తయారవుతుందని, ఈ ప్రక్రియను కూడా త్వరగా పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓలు చంద్రశేఖర్‌రావు, రామానాయుడు, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులరెడ్డి, వెంకటనాథరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



వివాదాస్పద స్థలంలో రేకులు షెడ్డును కూల్చేసిన దృశ్యం

అర్ధరాత్రి చెట్ల నరికివేత

- రేకులు షెడ్డూ కూల్చేశారు
- పరిశీలించిన అధికారులు..
- అది ప్రభుత్వ భూమిగా గుర్తింపు..
- అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు

బి.కోడూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తంగేడుపల్లె గ్రామ పరిధిలో సాగులో ఉన్న నిమ్మ, జామ, సపోటా చెట్లను బుధవారం రాత్రి నరికివేయడంతో పాటు అక్కడున్న రేకుల షెడ్డును కొందరు కూల్చేశారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయగా.. విచారణ చేపట్టిన అధికారులు అది ప్రభుత్వ భూమిగా గర్తించారు. ఈ మేరకు హెచ్చరికబోర్డు ఏర్పాటు చేశారు. బాధితులు వైసీపీ వారు కావడంతోనే టీడీపీ వారు కూల్చేశారని ఎమ్మెల్సీ గోవిందరెడ్డి పేర్కొన్నారు. అధికారులు, బాధితుల కథనం మేరకు..

బి.కోడూరు మండలం తంగేడుపల్లె రెవెన్యూ గ్రామ పొలంలో అదే గ్రామానికి చెందిన అఖింగుండ్ల సుబ్బరాయుడు దాదాపు 20 ఎకరాలలో నిమ్మ, జామ, సపోట తదితర చెట్లు వేసుకున్నాడు. ఆ చెట్లను బుధవారం రాత్రి అదే గ్రామానికి చెందిన కొంతమంది నరికేశారు. దీనిపై బాధితుడు ఫిర్యాదు చేయడంతో శుక్రవారం తహశీల్దారు మధునాయక్ అక్కడకు వెళ్లి పరిశీలించారు. అది ప్రభుత్వ భూమి అని గుర్తించి ఆ మేరకు అక్కడ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. చెట్లను నరికేసి, రేకుల షెడ్డును కూల్చిన ఘటనపై అఖింగుండ్ల సుబ్బరాయుడు ఫిర్యాదు మేరకు తంగేడుపల్లె గ్రామానికి చెందిన గోడి రమణారెడ్డి, గోడి భాస్కర్‌రెడ్డి, మరో 16 మందిపై కేసు నమోదు చేశామని బి.కోడూరు ఇన్‌చార్జి ఎస్‌ఐ రామక్రిష్ణ తెలిపారు. కాగా.. వివాదాస్పద స్థలాన్ని శుక్రవారం ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే సుధా పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ అఖింగుండ్ల సుబ్బరాయుడు, ఆయన కుమారుడు వైసీపీకి మద్దతుదారులని అన్నారు. వారు 2008 నుంచి ఐదరెకరాల పొలంలో పంటలు సాగుచేసుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన టీడీపీ మద్దతుదారులు బుధవారం రాత్రి సుబ్బరాయుడు పొలంలోకి వచ్చి జామ, నిమ్మ, సపోటా, మామిడి చెట్లను ధ్వంసం చేశారన్నారు. దౌర్జన్యానికి పాల్పడిన టీడీపీ నాయకులందరినీ అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అది ప్రభుత్వ భూమి : తహశీల్దారు

తంగేడుపల్లె రెవెన్యూ గ్రామానికి సర్వేనెం.271లో 110 ఎకరాల 80 సెంట్లు ఉంది. ఆ పొలం ఇప్పటికీ సబ్‌డివిజను కాలేదు. అయితే అదే సర్వేనెంబరు 284/1, 284/2 సర్వేనెంబరుగా విభజించుకుని అకింగుండ్ల సుబ్బరాయుడు, ఆయన కుటుంబసభ్యుల పేరుతో ఆన్‌లైన్ చేయించుకున్నారని తహశీల్దార్ మధనాయక్ తెలిపారు. ఈ సర్వేనెంబర్లు ఎలాంటి రికార్డుల్లో లేవని, ఈ పొలం ప్రభుత్వానిదేనని తహసీల్దారు అన్నారు. అయితే ఆన్‌లైన్ ప్రకారం అకింగుండ్ల వెంకటరమణకు ఖాతా నెం.347 సర్వే నెంబరు 284/1లో ఎకరా 57 సెంట్లు, అకింగుండ్ల సుబ్బమ్మ ఖాతా నెం.304 సర్వే నెం.284/2లో 8ఎకరాల 68 సెంట్లు, అకింగుండ్ల రామలక్షుమ్మ ఖాతా నెం.302 సర్వే నెం.284/1లో 8 ఎకరాల 68 సెంట్లు, అకింగుండ్ల సుబ్బరాయుడు ఖాతా నెం.178 సర్వే నెం.234లో ఎకరా 58 సెంట్లుగా నమోదై ఉందన్నారు. దాదాపు 20 ఎకరాలు ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తోందని ఇదంతా అక్రమమే అని తహశీల్దార్ తెలిపారు. ఈ పొలాలు అసైన్‌మెంటు కమిటీలో ఇవ్వలేదని అసలు సబ్ డివిజనే కాలేదని అన్నారు. ఇవన్నీ వారు సృష్టించుకున్నవే కనుక ఈ పొలం ప్రభుత్వానికి చెందుతుందని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు.



ఇది ప్రభుత్వ భూమి అంటూ రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు



ఊరంతా వెలుగులు.. దీపావళి సంబరాలు

దీపావళి పర్వదినం సందర్భంగా గురువారం జిల్లా వ్యాప్తంగా సంబరాలు ఆకాశమే హద్దుగా సాగాయి. దీపావళి పర్వదినం ఆనందపు కాంతులను విరజిమ్మింది. పల్లె, పట్టణం అనే తేడా లేకుండా ప్రతీ వీధిలో పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా బాణసంచా కాల్చుతూ సంతోషంగా గడిపారు. ముఖ్యంగా యువత పెద్ద శబ్దం వచ్చే టపాసులు కాల్చడంలో తలమునకలయ్యారు. వీధుల్లో ధూం..ధాం అనే శబ్దం తప్ప మరేమీ వినిపించలేదు. మహిళలు మట్టి దివ్వెలలో దీపాలను ఇంటి ముంగిట వరుసలుగా వెలిగించి చీకటిని పారదోలి కొంగ్రొత్త వెలుగులకు స్వాగతం పలికారు. తెల్లవారి లేచింది మొదలు పిల్లలంతా కేరింతలతో సందడి వాతావరణం కనిపించింది.

\- కడప కల్చరల్



వల్లభాయ్‌పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్పీ

కడప క్రైం/కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఇన్‌చార్జి కలెక్టర్ అదితిసింగ్, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అన్నారు. గురువారం ఉదయం నగరంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రన్‌ఫర్ యూనిటీ పరుగును జెండా ఊపి ప్రారంభించారు. ఎస్పీ, ఇన్‌చార్జి కలెక్టర్ స్వయంగా రన్‌ఫర్ యూనిటీలో పాల్గొన్నారు. అనంతరం వీరు మాట్లాడుతూ.. భారతదేశాన్ని ఏకీకరణ చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తాదివస్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా పండుగ వాతావరణంలో నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ పరుగు పోలీసుపరేడ్ గ్రౌండ్ నుంచి ప్రారంభమై ఎన్టీఆర్ సర్కిల్, కోటిరెడ్డిసర్కిల్, ఎస్పీ బంగ్లా, రాజారెడ్డివీధి, కోఆపరేటివ్ కాలనీ మీదుగా పోలీసు పరేడ్ గ్రౌండ్ వద్ద ముగిసింది. విజేతలకు బహుమతులు అందించారు. కలెక్టరేట్‌లో డీఆర్వో గంగాధర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఏక్తా దివస్ నిర్వహించారు.



పటేల్ చిత్రపటానికి నివాళి అలర్పిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

నయనం రోటరీ ధ్యేయం

● వైద్యుల కృషి... సభ్యుల సేవ.. దాతల సహకారం ● చీకటిని చీల్చే 'నయన'కాంతులు

● ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆస్పత్రిలో పేదలకు మెరుగైన సేవలు



ప్రొద్దుటూరు రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సర్వేంద్రియానాం నయనం ప్రధానం అన్నారు. కళ్లు లేని జీవితం ముందుకు సాగలేదు. ఎదుటి వ్యక్తులను ఆకట్టుకునేవి కళ్లు. మన ఆలోచనలు, ఆరోగ్యానికి ప్రతిబింబాలు కళ్లు... రంగుల ప్రపంచాన్ని చూస్తూ... కోటి కాంతులను పంచుతూ... కలలను పండించుకోవాల్సిన కళ్లకు కమ్ముకున్న కాలుష్యం, పోషకాహార లేమితో నిర్జీవంగా మారుతున్నాయి. పొడిబారడం, చూపు మందగించడం, శుక్లాలు వంటి సమస్యలకు గురవుతున్నాయి. ఇలాంటి ఎన్నో బాధలను గుర్తించి దాతల దాతృత్వం, ట్రస్టు సభ్యుల సేవ, వైద్యుల కృషితో పేదలకు నాణ్యమైన వైద్యసేవలు అందుతున్నాయి. వీటి ఫలితంగా 40 ఏళ్లుగా నిరుపేదలకు నయనాల వెలుగులను ప్రసాదిస్తోంది ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆస్పత్రి. వివరాల్లోకెళితే....

కంటి కటకం 35 శాతం ప్రొటీన్‌తోనూ 65 శాతం నీటితో నిండిఉంటుంది. వయసు పెరిగే కొద్దీ ప్రొటీన్ క్షీణిస్తూ ముద్దలుగా తయారవుతుంది. ఐదు పదులు దాటిన సగం మందికి, ఏడు పదులు దాటిన 70 శాతం మందికి కంటి సమస్యలు మొదలవుతాయి. ఫలితంగా క్రమక్రమంగా చూపు మసకబారుతుంది. చూపు పరిధిలో (ఫీల్డ్ ఆఫ్ విజన్) మధ్య ప్రాంతం మసకబారుతుంది. రంగులు యధాతథంగా కన్పించవు. స్పష్టత లోపిస్తుంది. ఇలాంటి సమస్యలన్నీ ప్రజలను పట్టి పీడిస్తుంటోంది. కంటి సమస్య నుంచి బయట పడాలంటే మహానగరాలకు వెళ్లాల్సి వస్తుండేది. అంతేకాకుండా అక్కడ వైద్యానికి అయ్యే ఖర్చు తడిసి మొపడయ్యేది. దీంతో 1985లో ప్రొద్దుటూరులో మాజీ ఎమ్మెల్యే కొప్పరపు సుబ్బారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త దేవరశెట్టి మోహన్‌రావు, పేదల కోసం రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్టును స్థాపించారు. ఇక్కడ అప్పట్లోనే పేదలకు నాణ్యమైన వైద్యం, ఉచితంగా కంటి సేవలు అందించేవారు. ఎంతో మహోన్నతమైన సంకల్పంతో స్థాపించారు. 2004లో సోమిశెట్టి చిన్నసుబ్బరాయుడు అల్లుడు గాథంశెట్టి రామక్రిష్ణ(యూఎస్ఏ), మరి కొందరు కలిసి ఈ ఆస్పత్రిని పునరుద్ధరించారు. 2005 నుంచి తాండవకృష్ణ, ఎంవీఎస్ ప్రభు, కోటా శివకుమార్ సహా మరో 13 మంది ఉచితంగా ఈ ట్రస్టు ద్వారా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారు. రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్టు ద్వారా వందలాది మంది నిరుపేదలు ఉచితంగా కంటి వైద్యం పొందుతున్నారు. వైద్యసేవలు, శస్త్ర చికిత్స, ఉచితంగా ఆహారం, మందులు, కంటి అద్దాలను ఆస్పత్రి సమకూర్చుతుండడంతో పేదల కళ్లల్లో వెలుగులు నిండుతున్నాయి.



శస్త్ర చికిత్సకు ముందు సమస్యను పరిశీలిస్తున్న నిపుణులు



శస్త్ర చికిత్సకు ఉపయోగించే ఆధునిక పరికరం ఫ్యాకోమిషన్

ఆధునిక వైద్యసేవలు

రోటరీ కంటి ఆస్పత్రి పరిసరాలు శుభ్రంగా కార్పొరేట్ స్థాయికి దీటుగా ఉన్నాయి. రోటరీ కంటి ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులు, 20 మంది సిబ్బంది నిత్యం వైద్యసేవలు అందిస్తున్నారు. 20 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆస్పత్రి పేదలకు ఉచిత వైద్యం అందించడమేకాక ధనవంతులకు తక్కువ ఫీజుతో నాణ్యమైన శస్త్ర చికిత్సను కూడా చేపడుతున్నారు. ఆస్పత్రిలో రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత వైద్యసేవలు అందుతున్నాయి. ఇందులో అత్యాధునిక వసతులతో కూడిన ఆపరేషన్ థియేటర్, కంటి విభాగానికి సంబందించిన ఆధునిక పరికరాలైన ఏఆర్ మిషన్, ఎస్కాన్, లాన్సోమీటర్, స్లిట్‌ల్యాంప్, ఫ్యాకో ఎమల్సిఫికేషన్ సర్జరీ పరికరాలు అందుబాటులో ఉన్నాయి. రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఆధునిక పరికరాలతో శస్త్రచికిత్స, సమర్థవంతమైన వైద్యుల నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయి. ప్రతి నెల మొదటి ఆదివారం నంద్యాలకు చెందిన రెటీనా వైద్యుడు డాక్టర్ క్రాంతి ఇక్కడ ఉచితంగా కంటి పరీక్షలు, నిర్ధారణ చికిత్స నిర్వహిస్తున్నారు. అంతేకాక ట్రస్టు ఆధ్వర్యంలో సేవా దృక్పథంతో ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ విభాగాల వైద్యశిబిరాలను కూడా నిర్వహిస్తున్నారు. ఓపీ విభాగంలో ప్రతినెల సుమారు 3 వేల మంది ఇక్కడ వైద్యసేవలు పొందుతున్నారు. నెలకు సుమారు 300 ఆపరేషన్లు చేస్తున్నారు. శస్త్ర చికిత్స సమయంలో ఉచితంగా రక్త పరీక్షలను ఆస్పత్రిలోనే నిర్వహిస్తున్నారు. వైద్యులు, సిబ్బంది జీతభత్యాలు అందుతుండగా, ట్రస్టు సభ్యులందరూ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా పేదలకు సేవా భావంతో ఉచిత సేవలు అందిస్తున్నారు.



శస్త్ర చికిత్స అనంతరం రోగిని పరీక్షిస్తున్న వైద్యురాలు చాందినీబేగం

పేదల సేవే పరమావధి



రోటరీ కంటి ఆస్పత్రిలో దాదాపుగా 40 ఏళ్లుగా పేదలకు ఉచిత కంటి వైద్యసేవలు నిర్వహిస్తున్నారు. రేషన్‌కార్డు ఉన్నవారికి ఉచిత వైద్యసేవలు, శస్త్ర చికిత్స, ఉచితంగా ఆహారం, మందులు, కంటి అద్దాలు అందిస్తున్నాం. సభ్యుల సేవాభావం చాలా గొప్పది. నేను 15 ఏళ్లగా ఇక్కడ సేవలను అందిస్తున్నాను. పేదలకు సేవ చేయడమే ట్రస్టు ముఖ్య ఆశయం.

కోటా శివకుమార్, రోటరీ కంటి ఆస్పత్రి ప్రెసిడెంట్, ప్రొద్దుటూరు.

చిరుత దాడిలో దూడ మృతి

- భయభ్రాంతులవుతున్న ప్రజలు



దూడ మృత కళేబరాన్ని పరిశీలిస్తున్న అటవీ, పశువైద్య అధికారులు

నిమ్మనపల్లి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పొలం వద్ద ఆవుల కోసం వేసుకున్న రేకుల షెడ్డులో వున్న దూడపై చిరుత పులి దాడి చేయడంతో దూడ మృతి చెందింది. చల్లావారిపల్లి బోడికొండ పాడి రైతు ఆదెన్న తన పొలంలో పాడి ఆవుల కోసం రేకుల షెడ్డును వేశాడు. ఇందులో ఆవులను అక్కడే మేపుతూ వుండేవాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఎప్పటిలాగే పాడి ఆవులకు మేపు వేసి రేకుల షెడ్డులో నిద్రపోయిన ఆయన ఉదయం లేచి చూడగా షెడ్డు ముందు రక్తపు జాడలు కనిపించాయి. అయితే ఆవుల్లో దూడ కనిపించక పోవడంతో చుట్టుపక్కల వెదకగా 20అడుల దూరంలో దూడ రక్తపు మడుగులో చనిపోయి పడివుందని తెలిపాడు. దీంతో అటవీశాఖ, పశువైద్యాధికారులకు సమాచారం ఇవ్వడంతో మదనపల్లి అటవీ శాఖ డీఆర్‌ఓ మధుసూదన్, పశువైద్యాధికారి సురేష్, తవళం బీట్ ఎఫ్‌డీఓ దీప, సంఘటనా స్థలంలో దూడ కళేబరాన్ని పరిశీలించారు. చిరుత దాడితోనే దూడ మృతి చెందినట్లు ఆనవాళ్లు వున్నాయని, అటవీ ప్రాతంలో దగ్గరగా వుండడంతో దూడను చంపి అడవిలోకి తీసుకెళ్లే ప్రయత్నం చేసినట్లు డీఆర్‌ఓ భావించారు. చల్లావారిపల్లి, సమీప ప్రజలు అప్రమత్తంగా వుండాలని చిరుతపులి కనిపిస్తే అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. పశువైద్యాధికారి దూడ కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించారు. శుక్రవారం బోడికొండ వద్ద గొర్రెలమందపై చిరుత దాడి చేయగా గట్టిగా కేకలు వేయడంతో చిరుత అక్కడి నుంచి పారిపోయినట్లు గౌనిగారిపల్లి రైతు శంకర తెలిపాడు. చిరుత దాడిలో రెండు గొర్రెలు గాయపడ్డాయి. చిరుత సంచరిస్తోదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎఫ్‌డీఓ దండోరా వేయించారు.

వైన్ లేదని రెచ్చిపోయిన యువకులు

- ములకలచెరువులో మద్యం దుకాణంపై దాడి

- రూ. 50వేలు విలువైన మద్యం బాటిళ్లు ధ్వంసం



దుకాణంలో ధ్వంసమైన మద్యం

ములకలచెరువు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ములకలచెరువులో గుర్తుతెలియని యువకులు రెచ్చిపోయారు. మద్యం దుకాణంలో వైన్ లేదని చెప్పడంతో దాడి చేశారు. రూ.50వేలు విలువైన మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. ఈ విషయమై మద్యం దుకాణం యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే.. ములకలచెరువులోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఎదురుగా ఉన్న ఆర్ఆర్ మద్యం దుకాణానికి గురువారం మధ్యాహ్నం గుర్తుతెలియని యువకులు మద్యం కోసం వచ్చారు. వైన్ కావాలని సేల్స్‌మెన్‌ను అడగడంతో లేదని సమాధానం చెప్పాడు. దీంతో ఆగ్రహానికి గురైన యువకులు మద్యం దుకాణంలో ఫర్నీచర్, మద్యం బాటిళ్లను ధ్వంసం చేశారు. సిబ్బందిపై దాడికి పాల్పడ్డారు. దీంతో పెద్ద ఎత్తున మద్యం బాటిళ్ళు పగిలిపోయాయి. ఘటన జరిగిన తక్షణం స్పందించిన సీఐ రాజారమేష్, ఎస్ఐ గాయత్రి నిందితుల కోసం ముమ్మర గాలింపు చర్యలు చేపట్టారు. ఈ విషయంపై మద్యం దుకాణం యజమాని చాకీ సెంటర్ నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు సీఐ చెప్పారు.

కోదండరామాలయంలో 'ఆక్టోపస్' మాక్ డ్రిల్



విన్యాసం చేస్తున్న ఆక్టోపస్ సిబ్బంది

ఒంటిమిట్ట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అసాంఘిక శక్తులు, టెర్రరిస్టులు దాడులు చేస్తే ఎలా ఎదుర్కోవాలనే అంశంపై కోదండ రామాలయంలో ఆక్టోపస్ పోలీసులు మాక్‌డ్రిల్ చేపట్టారు. ఆలయంలోకి ప్రవేశించిన టెర్రరిస్టులను చుట్టుముట్టి అంతమొందించడం, అనంతరం భక్తులను రక్షించే విధానాన్ని ప్రదర్శించారు. గాయపడిన వారిని వెంటనే ఆస్పత్రికి తరలించేందుకు అంబులెన్స్, వైద్య సిబ్బంది అప్రమత్తత, రెవెన్యూ అధికారులు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు అగ్నిమాపక సిబ్బంది తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆక్టోపస్, రెవెన్యూ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రూటా జిల్లా అధ్యక్షుడిగా రెహమాన్



సిబాతుర్ రెహమాన్, అబ్దుల్‌నాదిర్ షావలి,

మదనపల్లె అర్బన్/రాయచోటిటౌన్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): రూటా అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా ఎస్ఎండీ సిబాతుర్ రెహమాన్, జిల్లా కార్యదర్శిగా అబ్దుల్ నాదిర్ షావలిని ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి, రూటా అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ షేక్. మహమ్మద్ అలీ, పరిశీలకుడు పీఎండీ ఇలియాస్ తెలిపారు. అన్నమయ్య జిల్లా పరిధిలోని మదనపల్లె మున్సిపల్ ఉర్దూ హైస్కూల్‌లో గురువారం నిర్వహించిన చిత్తూరు, అన్నమయ్య తిరుపతి జిల్లాల ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ ప్రాంతీయ సదస్సులో ఉర్దూ మీడియం స్కూళ్ల సమస్యలపై చర్చించారు. అనంతరం జిల్లా కార్యవర్గ ఎన్నిక చేపట్టారు. ఎన్నికల అధికారి, పరిశీలకుల సమక్షంలో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి మరో 16 మంది సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రూటా ఫౌండర్, ప్రెసిడెంట్ సయ్యద్ హిదాయతుల్లా, రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రాష్ట్ర సమన్వయకర్త మహమ్మద్ అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

12 మంది కోడి పందెంరాయుళ్ల అరెస్టు

25 బైకులు స్వాధీనం ● యాభై మంది పరారీ

కలికిరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో జరుగుతున్న కోడి పందెంపై కలికిరి పోలీసులు భారీ స్థాయిలో జరిపిన దాడుల్లో 12 మంది పందెంరాయుళ్ళు పట్టుబడ్డారు. వీరితోపాటు 25 బైకులను స్వాధీనం చేసుకోగా మరో యాభై మంది వరకూ పందెంరాయుళ్ళు పారిపోయారు. సంఘటనపై ఇన్‌స్పెక్టర్ కె. రెడ్డిశేఖర్ రెడ్డి తెలిపిన వివరాల్లోకెళితే.... చీకటిపల్లె పంచాయతీ రంగనాథపురం వద్ద శుక్రవారం భారీ స్థాయిలో కోడిపందెం నిర్వహిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. కొందరు పందెం జరుగుతున్న తీరును వీడియో తీసి జిల్లా పోలీసు అధికారులకు పంపడంతో స్థానిక పోలీసులు అప్రమత్తమయ్యారు. అధికారుల ఆదేశాల మేరకు కోడి పందెం జరుగుతున్న ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్టారు. పోలీసుల రాకను పసిగట్టిన పందెంరాయుళ్ళు దాదాపు యాభై మంది వరకూ పారిపోయారు. మరో 12 మంది పోలీసులకు పట్టుబడ్డారు. వీరితోపాటు 25 బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారి నుంచి తొమ్మిది పందెం కోళ్ళు, రూ.19,990ల నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారందరినీ అరెస్టు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మండలంలో జూదం, కోడి పందాలు వంటి వాటిని నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

వ్యక్తి ఆత్మహత్య



చంద్ర మృతదేహం

ములకలచెరువు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జీవితం మీద విరక్తి చెంది తోట చంద్ర ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాల్లోకెళితే.... గూడుపల్లె పంచాయతీ కనుగొండవారిపల్లె వాసి తోట చంద్ర ములకలచెరువులోని ఓ హోటల్‌లో పనిచేస్తూ జీవిస్తున్నాడు కొంత కాలంగా భార్య, పిల్లల గురించి పట్టించు కోలేదు. దీంతో భార్య, పిల్లలు దూరంగా ఉన్నారని జీవితంపై విరక్తి చెంది ఇంట్లో కమ్మికి చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై మృతుని భార్య భవాని ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గాయత్రి తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఇసుక అక్రమ రవాణా వాహనాలు పట్టివేత

8 టిప్పర్లు, 2 లారీలు, ఎక్స్‌కవేటర్ స్వాధీనం



వాహనాలను స్వాధీనం చేసుకున్న నందలూరు తహసీల్దారు

ఒంటిమిట్ట/నందలూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు ప్రాంతాల్లో ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న ఎనిమిది టిప్పర్లు, రెండు లారీలు, ఎక్స్‌కవేటర్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఒంటిమిట్ట చెయ్యేరునది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లను ఒంటిమిట్ట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బిల్లులు లేకుండా ఇసుకను తరలిస్తున్న టిప్పర్లను స్వాధీనం చేసుకుని, డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నారు. బిల్లులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు తేలడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివప్రసాద్ వివరించారు.

నందలూరు మండలం కుందా నెల్లూరు సమీపంలోని పాత ఇసుక రీచ్‌లో శుక్రవారం అక్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు టిప్పర్లు, రెండు లారీలు, ఒక ఎక్స్‌కవేటర్‌ను సీజ్ చేసినట్లు తహసీల్దారు అమర్‌నాథ్ పేర్కొన్నారు. అందిన సమాచారం మేరకు నిఘా ఉంచి వాహనాలను పట్టుకున్నామన్నారు. సీజ్ చేసిన వాహనాలు తహసీల్దారు కార్యాలయం వద్ద ఉంచినట్లు తెలిపారు. వీఆర్‌ఓ శివ, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో మహిళ మృతిపై విచారణ!

వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ ఆరోపణలు ● విచారణకు ఆదేశించిన కలెక్టర్



ఆస్పత్రిలో విచారిస్తున్న డీఐఓ డాక్టర్ ఉషశ్రీ, తహసీల్దారు భీమేశ్వరరావు

పీలేరు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): స్థానిక ఎస్‌కేఆర్ ఆస్పత్రిలో వైద్యం పొం దుతూ మహిళ మృతి చెందడం కలకలం రేపింది. వైద్యుల నిర్లక్ష్యంతో ఆమె మృతి చెందిందని ఆరోపణలు వెల్లువెత్తడంతో కలెక్టర్ చామకూరి శ్రీధర్ విచారణకు ఆదేశించారు. దీంతో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ ఉషశ్రీ, పీలేరు తహసీల్దారు భీమేశ్వరరావు, తలుపుల పీహెచ్‌సీ వైద్యాధికారి రమేశ్‌రెడ్డి శుక్రవారం విచారణ చేపట్టారు. వివరాల్లోకెళితే...

గోరంట్లపల్లె పంచాయతీ కురవపల్లెకు చెందిన లక్ష్మీదేవి(55) తీవ్రమైన కడుపు నొప్పితో బాధపడుతుండడంతో బంధువులు బుధవారం ఉదయం ఆమెను ఎస్‌కేఆర్ ఆస్పత్రికి తీసుకువచ్చారు. అప్పటికే ఆమె పరిస్థితి బాగలేకపోవడంతో వైద్యులు ప్రాథమిక పరీక్షలు నిర్వహించి పేగుల్లో నెలకొన్న అంతర్గత రక్తస్రావం కారణంగా నొప్పి వస్తోందని, గుండె, కిడ్నీల సమస్యలతో ఆమె బాధపడుతోందని నిర్ధారించినట్లు వైద్యులు చెబుతున్నారు. అయితే ఏదైనా పెద్ద ఆస్పత్రులకు వెళ్లాలని సూచిస్తే ఆర్థిక స్తోమతలేదని, ఇక్కడే ఆపరేషన్ చేయాలని కోరడంతో ఆపరేషన్ చేసినట్లు వైద్యులు తెలిపారు. కొద్దిసేపటికి పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం మదనపల్లెలోని ఓ హృద్రోగ నిపుణుడి వద్దకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం ఉదయం ఆమె కన్నుమూసింది. దీంతో పీలేరులో జరిగిన వైద్యంలో లోపాలున్నాయని, ఈ కారణంగానే ఆమె చనిపోయిందని ఆరోపిస్తూ బంధువులు మృతదేహంతో ఆస్పత్రి చేరుకున్నారు. పెద్దఎత్తున జనం గూమిగూడడంతో పోలీసులు రంగప్రవేశం చేసి వారికి సర్దిచెప్పారు. జరిగిన సంఘటనపై ఆరా తీశారు. అయితే ఎస్‌కేఆర్ వైద్యుల నిర్లక్ష్యం కారణంగా మహిళ మృతి చెందిందని ప్రజాసంఘాలు, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సంఘటనపై సమగ్ర విచారణ జరిపి తనకు నివేదిక అందజేయాలని కలెక్టర్ జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారిని ఆదేశించారు. శుక్రవారం ఉదయం ఆమె పీలేరు తహసీల్దారు భీమేశ్వరరావు, తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రమేశ్‌రెడ్డి సమక్షంలో ఆస్పత్రి నిర్వాహకుడు డాక్టర్ వసీంను విచారించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ విచారణ సారాంశాన్ని నివేదిక కలెక్టర్‌కు అందజేస్తామని తెలిపారు.

ఆరోపణలు తగదు

- ఐఎంఏ అధ్యక్షుడు

ఏదైనా సంఘటన జరిగినప్పుడు పూర్వాపరాలు విచారించకుండా కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టడం బాధిస్తోందని ఐఎంఏ పీలేరు శాఖ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. ఐఎంఏ సభ్యులతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సంఘటన జరిగినప్పుడు వైద్యుల వివరణ లేకుండా పోస్టులు పెట్టడం సరికాదన్నారు. మహిళ 'హోలో విస్కస్ పెర్‌ఫోరేషన్, సెప్‌సిస్, సీకేడీ, సీఓపీడీ' వ్యాధులతో బాధపడుతూ ఆస్పత్రికి వచ్చిందన్నారు. ఆ లక్షణాలున్న వారిలో 50 శాతం హైరిస్కు ఉంటుందని తెలిపారు. సమావేశంలో వైద్యులు రాజా సాహెబ్, భారతి, ఈశ్వర సురేంద్ర, శశి, భరత్, వసీం, తదితరులు పాల్గొన్నారు.

'డీడీఆర్‌సీ'ని విజయవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ చామకూరి శ్రీధర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

రాయచోటి(కలెక్టరేట్), నవంబరు1 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధ న్‌రెడ్డి ఆధ్వర్యంలో 3న నిర్వహించ బోయే డీడీఆర్‌సీ సమావేశాన్ని విజయవంతం చేయాలని అధికా రులను కలెక్టర్ ఆదేశించారు. శుక్ర వారం సాయంత్రం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మంత్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ రివ్యూ కమిటీ సమావేశంపై జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా అధికారులందరూ శాఖల పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికలను తయారు చేసి వెంటనే సీపీఓకి అందజేయాలని ఆదేశించారు. వీటిని జిల్లా ఇన్‌చార్జి మంత్రికి వివరించేందుకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని జాయింట్ కలెక్టర్, సీపీఓను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఆదర్శరాజేంద్రన్, డీఆర్‌ఓ మధుసూదన్‌రావు, రాయచోటి ఆర్డీఓ శ్రీనివాస్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రేపు జిల్లా అభివృద్ధి సమీక్ష : కలెక్టర్

3న జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. పీజీఆర్ఎస్ సమావేశం హాలులో ఉదయం 10 గంటలకు సమావేశం నిర్వహిస్తారన్నారు. సమావేశానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి జనార్ధన్ రెడ్డి, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. జిల్లాలో అమలవు తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సమగ్ర నివేదికలు రూపొందించాలని అధికారులందరికీ ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు.

దేశ భద్రతే ధ్యేయంగా వల్లభాయ్ పటేల్ కృషి



5కే రన్‌లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది

రాయచోటిటౌన్, నవంబరు1(ఆంధ్రజ్యోతి): దేశ భద్రత ఐక్యత పట్ల నిస్వార్థంగా కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని రాయచోటి డీఎస్పీ విష్ణుమోహన్ అన్నారు. గురువారం దేశ సమైకృత దినోత్సవం పురస్కరించుకుని జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ సమైకృతా దినంగా పరిగణించి యూనిటీ రన్ నిర్వహించారు. పటేల్ విగ్రహానికి నివాళులర్పించి యూనిటీ రన్‌ను ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ ఉప ప్రధానిగా, మొట్టమొదటి కేంద్ర హోం మంత్రిగా పటేల్ దేశానికి అంకిత భావంతో సేవలందించారన్నారు. యూనిటీ రన్‌లో ఏఆర్ డీఎస్పీ చిన్నిక్రిష్ణ, ఆర్(అడ్మిన్), రామక్రిష్ణ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ పెద్దయ్య, లక్కిరెడ్డిపల్లె సీఐ కొండారెడ్డి, ట్రాఫిక్ సీఐ విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

రెండు బైక్‌లు ఢీ - ఒకరు మృతి

గాలివీడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పేరాలగుట్ట వద్ద రెండు బైక్‌లు ఢీకొనడంతో సురేంద్ర (42) మృతి చెందగా కదిరి రామకృష్ణ గాయాల పాలయ్యారని పోలీసులు తెలిపారు. ఈతోటివారిపల్లె వాసి రామకృష్ణ బైక్‌పై వెళుతుండగా పేరాలగుట్ట వద్ద పెద్ద మండెం మండలం మట్లివారిపల్లె వాసి సురేంద్ర బైక్‌తో ఢీకొన్నాడు. రామకృష్ణ కాలికి గాయమైంది. తలకు బలమైన గాయమైన సురేంద్ర పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సురేంద్ర మృతి చెందినట్లు తెలిపారు. ఎస్ఐ రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రహదారుల మరమ్మత్తుల కోసం 'మిషన్ పథ్ హోల్ ఫ్రీ'

- కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి(కలెక్టరేట్), నవంబరు1 (ఆంధ్రజ్యోతి): ఆరు నియోజకవర్గాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తుల కోసం 'మిషన్ పథ్ హోల్ ఫ్రీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో దెబ్బతిన్న రహదారులను మరమ్మత్తులు చేపట్టేందుకు ప్రభుత్వం మిషన్ పథ్ హోల్ ఫ్రీని నేడు ప్రారంభించనుందని, జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో ముఖ్యమైన రహదారుల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. రాయచోటి నియోజకవర్గం సంబేపల్లెలో సీకే రోడ్డు నుంచి నరసారెడ్డిపల్లె రహదారిపై దెబ్బతిన్న ప్రదేశాల్లో మరమ్మత్తులు, కోడూరు నియోజకవర్గం పెద్ద ఓరంపాడు నుంచి ఎల్లాయిపల్లి ఆశ్రమం వరకు రహదారిపై మరమ్మతులు, పీలేరు నియోజకవర్గం పొంతలచెరువు నుంచి తిమ్మాపురం రహదారిపైన మరమ్మత్తులు, మదనపల్లె నియోజకవర్గం అనంతపూరు- పలమనేరు నుంచి బొమ్మనచెరువు రోడ్డుపై, రాజంపేట నియోజకవర్గం సీఆర్‌పి నుంచి తాళ్లపాక వరకు రహదారిపై, తంబళ్లపల్లె నియోజకవర్గం కోటకొండ నుంచి దందువారిపల్లి రహదారిపై మరమ్మతులు మిషన్ పథ్ ఫ్రీ ద్వారా చేయనున్నట్లు కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రూ.50వేలు కొట్టు.. బెల్టుషాపు పట్టు

- మద్యం వ్యాపారుల బంపర్ ఆఫర్
- పోటీ పడుతున్న బెల్టుషాపు నిర్వాహకులు
- పల్లెల్లో జోరుగా వెలుస్తున్న బెల్టుషాపులు
- కొరవడిన ఎక్సైజ్, పోలీసుశాఖల నిఘా



బద్వేలు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): తాగినోడికి తాగినంత అన్న ట్లు ఎక్కడ పడితే అక్కడ మద్యం ఫుల్లుగా దొరుకుతోంది. మద్యం షాపులు దక్కించుకున్న వాళ్లే బెల్టుషాపుల ఏర్పాటుకు తెరలేపారు. రూ.50వేలు ఇవ్వండి.. బెల్టుషాపు పెట్టుకోండి అంటూ బంపర్ ఆఫర్ ఇస్తున్నారు. దీంతో పల్లెల్లో జోరుగా బెల్టుషాపులు వెలుస్తు న్నాయి. కొత్తమద్యం పాలసీ ప్రక్రియ పూర్తయి జిల్లా వ్యాప్తంగా మద్యం షాపులు వెలిశాయి. గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభు త్వంలో రకరకాల కొత్త మద్యం బ్రాండ్‌లను విక్రయించారు. సగటు మద్యం ప్రియులు ఎక్కువగా తాగే పాత బ్రాండ్‌లు కనిపించకుండా చేశారు. తెలుగు దేశం ప్రభుత్వం ఏర్పడ్డాక మద్యం పాల సీలో పాత మద్యం బ్రాండ్‌లు అందుబాటులోకి తెచ్చారు. అన్ని రకాల నాణ్యమైన బ్రాండ్‌లను విక్రయిస్తామని ప్రభుత్వం చెబుతూ వచ్చింది. ఆ మేరకు మద్యం షాపుల్లో వివిధ రకాల బ్రాండ్లు దిగాయి. ఇదే అదునుగా టెండర్లలో మద్యం షాపులు దక్కించుకున్న వారు మద్యం విక్రయాలను పెద్ద ఎత్తున విక్రయించి సొమ్ము చేసుకునే పనిలో పడ్డారు. మద్యం షాపుల ఏర్పాటుకు భారీగా పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందని.. ఆ డబ్బులు త్వరగా సంపాదించుకునేందుకు బెల్టుషాపుల ఏర్పాటుకు తెగబడినట్లు తెలుస్తోంది.

ప్రతి మండల కేంద్రంలో షాపులు దక్కించుకున్న వారు ఆ మండలంలోని గ్రామాలలో బెల్టుషాపులు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. బద్వేలు, పోరుమామిళ్ల లాంటి ప్రాంతంలో మద్యం షాపులు దక్కించుకున్న వారు బెల్టుషాపులు పెట్టుకునేందుకు సిండికేట్‌లుగా ఏర్పడి ఊర్లను పంచుకునే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బెల్టుషాపులు పెట్టుకునే వారు కూడా ఎక్కువయ్యారు. బెల్టుషాపుల ద్వారా లక్షలు సంపాదించే పరిస్థితులు ఉండడంతో పల్లెల్లో బెల్టుషాపులకు పోటీ ఎక్కువైంది. దీంతో బెల్టుషాపు కావాల్సిన వారు 50వేలు చెల్లిస్తే... మందు సరఫరా చేస్తామంటూ మద్యం వ్యాపారులు తెగేసి చెబుతున్నారు. దీనికి బెల్టుషాపు నిర్వాహకులు తగ్గేది లేదంటూ మద్యం షాపులు దక్కించుకున్న వారికి డబ్బులు ముట్టు చెబుతున్నారు. ఈ లెక్కన పల్లె పల్లెకు ఒక బెల్టుషాపు వెలుస్తున్నట్లు సమాచారం.

బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా 17 మద్యం షాపులు ఏర్పాటయ్యాయి. ఒక్క మద్యం షాపు ద్వారా 10 నుంచి 15 వరకు బెల్టు షాపులు పెట్టే పరిస్థితులు కనపడుతున్నాయి. బెల్టుషాపుల ద్వారానే మద్యంషాపుల యజమానులకు కనీసం అంటే ఆరేడు లక్షలు వసూలయ్యే అవకాశం ఏర్పడింది. మద్యం షాపుతో పాటు బెల్టు షాపులు ఏర్పాటు చేస్తే ఎక్కువ రేట్లకు మద్యం విక్రయించి పెట్టిన పెట్టుబడితో పాటు లక్షలు సంపాదించుకోవచ్చనే ఆలోచనతో మద్యంషాపుల వారు బిజీగా ఉన్నారు. బెల్టుషాపులు ఎక్కువైతే ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న పల్లె సీమల్లో వివాదాలు, గొడవలు చోటు చేసుకునే పరిస్థితి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈపరిస్థితులలో బెల్టుషాపుల ఏర్పాటుపై ఎక్సైజ్‌శాఖాధికారులు, పోలీసులు నిఘాపెట్టి చర్యలు తీసుకోవాల్సి అవసరం ఉంది.

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు

గ్రామాలలో ఎవరైనా బెల్టుషాపులు నిర్వ హిస్తే కఠిన చర్యలు తప్పవు. బెల్టుషా పుల ద్వారా మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం. ఇప్ప టికే బెల్టుషాపులపై ప్రత్యేక దృష్టి సారిం చి.. చర్యలు తీసుకుంటున్నాం. ఎక్కడైనా బెల్టుషాపులు ఏర్పాటు చేస్తున్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలి.

-సీతారామిరెడ్డి, ఎక్సైజ్ సీఐ, బద్వేలు

బెల్ట్ షాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్

కాశినాయన నవంబరు (ఆంధ్రజ్యోతి) 1: నర్సాపురం పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఎస్ఐ హనుమంతు పలువురు బెల్టుషాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మండల వ్యాప్తంగా పలుగ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్ముతుండగా పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. పట్టుబడిన వారికి ఎస్ఐ కౌన్సెలింగ్ ఇస్తూ.. ఇకపై అక్రమంగా మందు అమ్ముతూ పట్టుబడితే కేసు నమోదు చేసి రూ.లక్ష రూపాయలు జరిమానా విధిస్తామన్నారు. అనంతరం వీరిని తహసీల్దారు వెకంటసుబ్బయ్య వద్ద బైండోవర్ చేశామని తెలిపారు.



బెల్టుషాపు నిర్వాహకులకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్ఐ హనుమంతు

377 పరుగుల భారీస్కోర్ సాధించిన అనంతపురం జట్టు



కిరణ్‌కుమార్ (109 పరుగులు), ప్రణధీర్ (79), కౌశిక్ (75)

కడప స్పోర్ట్స్, నవంబర్ 1 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-14 ఇంటర్ డిస్ట్రిక్ట్ గ్రూప్-బి మల్టీ డే రెండు రోజుల క్రికెట్ మ్యాచ్‌లలో భాగంగా శుక్రవారం విజయనగరం జట్టుపై అనంతపురం జట్టు 377 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఇతర మ్యాచ్‌లలో గుంటూరు, శ్రీకాకుళం జట్లు స్వల్ప స్కోర్ల వెనుకంజలో వున్నాయి. వివరాలిలా.... కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో అనంతపురం-విజయనగరం జట్ల మధ్య సాగిన మ్యాచ్‌లో తొలుత టాస్‌నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 90 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 377 పరుగుల భారీ స్కోర్ సాధించింది. ఇందులో కిరణ్‌కుమార్ 109 పరుగులు చేయగా.. ప్రణధీర్ 79, రోహిత్ రాయల్ 57 పరుగులు చేశారు.

కేఓఆర్ఎం మైదానంలో నెల్లూరు-గుంటూరు జట్ల మధ్య జరిగిన మరో మ్యాచ్‌లో టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన నెల్లూరు జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 49 ఓవర్లలో 164 పరుగులకు ఆలౌట్ అయ్యింది. తదుపరి బ్యాటింగ్‌కు దిగిన గుంటూరు జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 39 ఓవర్లలో 1 వికెట్ నష్టపోయి 137 పరుగులు చేసింది. ఇందులో కౌశిక్ 75 పరుగులు చేశారు. అలాగే నగర రిమ్స్ సమీప వైయస్ రాజారెడ్డి ఏసీఏ క్రికెట్ మైదానంలో క్రిష్ణా-శ్రీకాకుళం జట్ల మధ్య సాగుతున్న మరో మ్యాచ్‌లో టాస్ నెగ్గిన క్రిష్ణా జట్టు బ్యాటింగ్‌కు దిగి 60.1 ఓవర్లలో కేవలం 115 పరుగులకే చేతులెత్తేసింది. తదుపరి బ్యాటింగ్‌కు దిగిన శ్రీకాకుళం జట్టు మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 34 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 102 పరుగులు చేసింది. ఇందులో జోగేంద్ర 33 పరుగులతో నాటౌట్‌గా క్రీజ్‌లో వున్నారు. దీంతో మరో 13 పరుగుల వెనుకంజలో శ్రీకాకుళం జట్టు నిలిచింది. ఆటకు శనివారం చివరిరోజు

మైలవరానికి 9వేలక్యూసెక్కులు విడుదల

కొండాపురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గండికోట ప్రాజెక్టు నుంచి మైలవరం జలాశయానికి శుక్రవారం 9వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తునట్లు డీఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. ప్రాజెక్టులోకి అవుకు రిజర్వాయిర్ నుంచి జీఎన్ఎస్ఎస్ వరద కాలువ ద్వారా 9000 క్యూసెక్కుల కృష్ణాజలాలు వచ్చి చేరుతు న్నాయన్నారు. ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 26.02 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు డీఈ తెలిపారు.

విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు

కడప క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కడప జిల్లాఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం నగరంలోని చౌడేశ్వరి స్కూలు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని యాంటి హ్యూమన్‌ట్రాఫికింగ్ ఎస్ఐ శాంతమ్మ విద్యార్థులకు సూచించారు.

4 నుంచి బీఈడి సెమిస్టరు పరీక్షలు

కడప ఎడ్యుకేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వైవీయూ పరిధిలో బీఈడి కళాశాలల 2, 4 సెమిస్టర్ల విద్యార్థులకు ఈ నెల 4 నుంచి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసరు క్రిష్ణరావు తెలిపారు. ఈ పరీక్షల కోసం జిల్లావ్యాప్తంగా 16 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే 16900 మంది విద్యార్థులు హాజరవుతున్నారని అన్నారు. పరీక్షల నిర్వహణకు వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి, రిజిస్ట్రారు ప్రొఫెసరు పద్మ మార్గదర్శకం మేరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల నిర్వహణకు అబ్జర్వర్లతో పాటు హైపవర్ కమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యార్థులు హాల్‌టికెట్లను చదువుతున్న కళాశాలల నుంచి పొందాలన్నారు. విద్యార్థులు సౌకర్యవంతంగా పరీక్షలు రాసేందుకు చూడాలని ప్రిన్సిపల్‌కు సూచించారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య



పులివెందుల టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పులివెందుల పట్టణంలోని శ్రీనివాస హాల్ థియేటరు సమీపంలోని తమ ఇంట్లో నవ్యశ్రీ (21) అనే వివాహిత ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. బంధువుల కథనం మేరకు.. పులివెందుల పట్టణం శ్రీనివాస థియేటరు సమీపంలో నివశిస్తున్న మహేశ్‌కుమార్ అనే వ్యక్తి స్టేట్‌బ్యాంకులో అటెండరుగా విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి సత్యసాయి జిల్లా తలుపులకు చెందిన నవ్యశ్రీతో దాదాపు 16 నెలల కిందట వివాహమైంది. మహేశ్‌కుమార్ ఉద్యోగానికి వెళ్లడంతో ఎవరూ లేని సమయం చూసి నవ్య చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. మధ్యాహ్నం భోజనానికి వచ్చిన మహేశ్ ఎంత సేపు తలుపు తట్టినా డోరు తీయకపోవడంతో ఇతరుల సాయంతో తలుపులు పగలగొట్టి ఇంట్లో ప్రవేశించాడు. అయితే అప్పటికే నవ్యశ్రీ ఉరి వేసుకుని మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషం తెలుసుకున్న ఎస్ఐ నారాయణ సంఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నవ్యశ్రీ మృతికి కుటుంబ కలహాలా లేక మరేమైనా కారణమా అనేది విచారణలో తేలాల్సి ఉంది.

ఆర్టీసీ బస్సు ఢీ - పలువురికి గాయాలు



ఘటనా స్థలంలో గాయపడినవారు

జమ్మలమడుగు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామ సమీపాన గురువారం ఆర్టీసీ బస్సు ఆటోను ఢీకొన డంతో పలువురికి గాయాలయ్యాయి. వివరాలిలా.. నొస్సం గ్రామం నుంచి ప్రయాణికులతో ఆటో జమ్మలమడుగు వస్తుండగా.. ఆళ్లగడ్డ నుంచి జమ్మలమడుగు వస్తున్న ఆర్టీసీ బస్సు వెనుకవైపు నుంచి ఢీకొంది. దీంతో పెద్దముడియం మండలం కల్వటాల గ్రామానికి చెందిన హుస్సేన్‌సాహెబ్ అనే వ్యక్తికి కుడిచెయ్యి, కుడికాలుకు రక్తగాయాలయ్యాయి. అలాగే వెంకటసుబ్బమ్మ, నాగలక్ష్మి, సుబ్బలక్ష్మి, తదితరులు గాయపడ్డారు. వీరిని జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన హుస్సేన్‌సాహెబ్‌ను మెరుగైన చికిత్స కోసం ప్రొద్దుటూరుకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ సిలిండర్ లీకై గాయపడ్డ వ్యక్తి మృతి

పెండ్లిమర్రి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొండూరు హరిజనవాడకు చెందిన వేంపల్లె వరపుత్రుడు గత శుక్రవారం ఇంటి వద్ద గ్యాస్ సిలిండర్ లీకేజీ కావడంతో గాయపడ్డాడు. చికిత్స నిమిత్త కడప రిమ్స్‌కు తరలించారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

మూడు గడ్డివాములు దగ్ధం

పోరుమామిళ్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పోరుమామిళ్లలోని మూల వీధిలో శుక్రవారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదంలో మూడు గడ్డివాములు దగ్ధమయ్యాయి. టి.పద్మావతి, వరదరాజుల రత్తమ్మ, ముద్దేటి రమణయ్య అనే రైతులు పశువుల మేతకు నిల్వ ఉంచుకున్న గడ్డివాములు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్నిమాపక కేంద్రం అధికా రులు మంటలు అదుపు చేశారు. అయితే అప్పటికే గడ్డివాములు కాలిపోయి రూ.50వేలు నష్టం వాటిల్లింది. ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు విజ్ఞప్తి చేశారు.

అర్థవంతమైన చర్చ సాగేనా..?

- ప్రజా సమస్యలకు పరిష్కారం చూపేనా..?
- నేడు జడ్పీ స్టాండింగ్ కమిటీ సమావేశం



కడప రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్(జడ్పీ) స్థాయి సంఘాల సమావేశాన్ని శనివారం జడ్పీలో నిర్వహించను న్నారు. ఇప్పటికి దాదాపు 13 సమావేశాలు నిర్వహించినప్పటికీ ఏనాడూ ఆయా శాఖల పనితీరుపై అర్థవంతమైన చర్చ కొనసాగించలేదు. ఆయా కమిటీల చైర్మన్లు, సభ్యులు మొక్కుబడి సమావేశాలతోనే సరిపుచ్చుతున్నారు. వెరసి సమావేశాల పేరుతో అయ్యే ఖర్చు లు మాత్రం తడిపి మోపెడవుతున్నాయి. ప్రణాళిక అండ్ ఆర్థికం, గ్రామీణాభివృద్ధి, విద్య మరియు వైద్యసేవలు, నిర్మాణపు పనులు, స్త్రీ సంక్షేమం, వ్యవసాయం, సాంఘిక సంక్షేమ స్థాయి సంఘ సమావేశాలను నిర్వహించను న్నారు. 2024 ఖరీఫ్‌లో వర్షాభావ పరిస్థితుల కారణంగా వ్యవసాయ పంటలు దెబ్బతినడంతో రైతులు కష్టాలలో కొట్టుమిట్టాడుతున్నారు. పంటనష్ట పరిహారం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అందడంలో జాప్యం జరుగుతోంది.

రబీలో అదునులో వర్షాలు పడినప్పటికీ పంటసాగుకు తగిన రుణాలు అందక అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారు. కూరగాయల పంటలు పూర్తిగా దెబ్బతినడంతో వాటి ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. బ్లాక్ మార్కెట్‌లో ఎరువులు హల్‌చల్ చేస్తున్నాయి. గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయి. జిల్లాలోని ఆయా గ్రామాలలో కనీస శుభ్రతలేదు. ఎక్కడపడితే అక్కడ చెత్త దర్శనమిస్తోంది. పారిశుధ్యపు పనులు సక్రమంగా సాగడం లేదు. విషజ్వరాలతో ప్రజలు అల్లాడుతున్నారు. ఆసుపత్రుల్లో తగిన మందుల్లేక నానా యాతన పడుతున్నారు. గ్రామీణ మంచినీటి సరఫరా పథకం నత్తనడకన సాగుతోంది. ఇక నిరుపేదల జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ఏర్పాటు చేసిన ఉపాధి హామీపథకం ద్వారా జిల్లాలో జరుగుతున్న పనుల్లో పురోగతి కనిపించడం లేదు. ఇదివరకు చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. జిల్లాలోని వసతి గృహాల పనితీరు సక్రమంగా లేదు. తాగునీరు, ఇతర మౌలిక వసతులు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు. సమగ్ర శిశు అభివృద్ధి పథకం ద్వారా జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల ద్వారా గ్రామ స్థాయిలో నడుస్తున్న పలు అంగన్‌వాడీలు అద్దెభవనాలలో కొనసాగుతున్నాయి. వీటిలో మౌలిక సదుపాయాలైన తాగునీరు, మరుగుదొడ్లు ఇతరత్రా సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదు. పీహెచ్‌సీ కేంద్రాలలో మౌలిక వసతుల లేమి, సిబ్బంది కొరత వేధిస్తోంది. వీటన్నింటిపై సమీక్ష నిర్వహించి ప్రజలకు న్యాయం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులు, ప్రజా ప్రతినిధులపై ఉంది. కానీ ఈ దిశగా స్టాండింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించడం లేదు. శనివారం నిర్వహించే సమావేశమైనా పూర్తిస్థాయిలో చేపట్టి సమస్యలపై చర్చించి తగు పరిష్కారం చూపుతారని ప్రజలు భావిస్తున్నారు.

నా భర్త.. నాకు కావాలి

- భర్త ఇంటి వద్ద యువతి ఆందోళన
- పోలీసు స్టేషన్‌కు చేరిన పంచాయితీ



గురునాథం, అంకాళమ్మ పెళ్లి నాటి ఫొటో, గురునాథం ఇంటి వద్ద యువతి ఆందోళన

వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఆరేళ్లుగా ప్రేమించుకున్నారు. ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అబ్బాయి తరపు తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో వివాదం తలెత్తింది. దీంతో నా భర్త నాకు కావాలంటూ వారి ఇంటి ముందు అమ్మాయి ధర్నా చేయడంతో ఘర్షణకు దారితీసింది. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పంచాయితీ పోలీస్‌స్టేషన్‌కు చేరంది. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందిస్తే చర్యలు తీసుకుంటామని సీఐ సురేష్‌రెడ్డి తెలిపారు. పూర్తి వివరాలిలా.. వేంపల్లెకు చెందిన పసుపులేటి గురునాథం, అలవలపాడు గ్రామానికి చెందిన అంకాళమ్మ కొప్పర్తి పారిశ్రామికవాడలోని ఓ కంపెనీలో పనిచేసే వారు. ఈ నేపథ్యంలో వీరు ప్రేమలో పడ్డారు. ఆరు సంవత్సరాలు ప్రేమించుకున్నారు. వారం రోజుల క్రితం తల్లిదండ్రులకు తెలియకుండా బద్వేల్ దగ్గర శివాలయంలో వివాహం చేసుకున్నారు. అనంతరం అలవలపాడులోని యువతి ఇంటికి వచ్చారు. మూడు రోజుల క్రితం ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లిన గురునాథం తిరిగి రాకపోవడంతో అంకాళమ్మ వేంపల్లెలోని గౌరీనగర్‌లో ఉన్న గురునాథం ఇంటి తమ బంధువులతో కలసి వెళ్లి ఆందోళనకు దిగింది. నన్ను పెళ్లి చేసుకున్నాడు, నా భర్త నాకు కావాలంటూ ధర్నాకు దిగింది. దీంతో అక్కడున్న అబ్బాయి తరపువారితో ఘర్షణకు దిగారు. ఈ విషయం తెలిసిన పోలీసులు అక్కడకు చేరుకోవడంతో పంచాయతీ పోలీసు స్టేషన్‌కు చేరింది. కాగా ఆ యువతి నన్ను పెళ్లిచేసుకున్నాడు, వారి తల్లిదండ్రుల ఒత్తిడితోనే నా భర్త వద్దకు రాలేదంటూ తెలిపింది. అయితే ఈ సమస్య కొలిక్కి రాలేదు, పంచాయితీ కొనసాగుతోంది. ఈ వ్యవహారంలో ఎలాంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందితే చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

మహిళ అదృశ్యం



కడప క్రైం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కడప నగరం నాగరాజుపేటలో ఓ మహిళ అదృశ్యమైనట్లు వన్‌టౌన్ ఎస్ఐ అమర్‌నాథరెడ్డి తెలిపారు. కమలాపురం మండలం చదిపిరాళ్ల గ్రామానికి చెందిన కొర్రపాటి శ్రీమంతి (29) గత కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడు తూ ఉండేది. అక్టోబరు 10వ తేదీ కడప నాగరాజుపేటకు వచ్చిన ఆమె తిరిగి ఇంటికి పోకపోవడంతో కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు. మహిళా ఆచూకీ తెలిసిన వారు 9121100510, 9121100511కు సమాచారం అందించాలని కోరారు.

సర్పంచ్ మృతి

వల్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని దుగ్గాయపల్లె సర్పంచ్ పాశం పెద్దక్క మృతి చెందింది. దుగ్గాయపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని పాపాఘ్నినగర్‌కు చెందిన ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతోంది. గురువారం ఆమె నివాసంలో మృతి చెందింది. సమాచారం అందుకున్న వైసీపీ మండల కన్వీనరు, మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్బిరెడ్డి వీరారెడ్డి, మాజీ సర్పంచ్ శంకర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సుబ్బారెడ్డి, వైసీపీ నేతలు తదితరులు ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

వృషభాచలేశ్వరా...ఏమిటీ దుస్థితి

- పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో నిండిన పుష్కరిణి

వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయల స్థిర చరాస్తులు కలిగిన వేంపల్లె పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన వృషభాచలేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన పుష్కరిణి దయనీయ పరిస్థితిలో ఉంది. వేంపల్లె పట్టణంలోని మఠం వీధిలో పూర్వం నుంచి పుష్కరిణి ఉండేది. ఇక్కడ నీట మునిగి, అవతలి ఒడ్డున ఉన్న స్వామి వద్దకెళ్లి పూర్వం పూజలు చేసేవారు. కాల క్రమంలో శిథిలావస్థకు చేరుకోగా ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో పుష్కరిణికి నిధులు కేటాయించి శిథిలావస్థలో ఉన్న దానిని సక్రమంగా నిర్మించారు. కార్తీకమాసంలో నదుల్లో నీళ్లు లేని సమయంలో ఇక్కడ గౌరీదేవి నిమజ్జనం చేసేవారు. ఇలా పవిత్రంగా ఉండాల్సిన పుష్కరిణి ప్రస్తుతం అధ్వానంగా తయారైంది.



పిచ్చిమొక్కలు, చెత్తాచెదారంతో అధ్వానంగా ఉన్న వృషభాచలేశ్వరస్వామి పుష్కరిణి

దుర్గంధంలో పుష్కరిణి

పుష్కరిణి చూసిన ప్రజలు ఇదేమిటీ స్వామి ఇంత అధ్వానంగా ఉంచారంటూ ఆవేదన చెందుతున్నారు. పుష్కరిణి పిచ్చిమొక్కలతో నిండి మురికికూపంలా తయారైంది. చెత్తాచెదారాంతో పాటు ప్యాకెట్లు ఒక్కచోటకు చేరి కుళ్లిపోయి దుర్గంధం వెదజల్లు తోంది. ఇక పుష్కరిణి లోపలికి వెళ్లే ద్వారం వద్ద ఉన్న గేటు విరిగిపోయి ఉంది. ఎవరుపడితే వారు లోపలికి వెళ్లి మద్యం సేవిస్తున్నట్లు అక్కడి పరిస్థితిని బట్టి అర్థమవుతోంది. దీనిపై ఆలయ అధికారులు, సిబ్బంది దృష్టి సారించి పుష్కరిణి శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.



ముఖద్వారం విరిగిపడి ఉన్న దృశ్యం

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.129/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Majjari Shasi Kala - Opponents

Opponent No.1 కు నోటీసు

1) Majjari Shasikala D/o M. Hari Krishna, aged 29 years, Hindu, R/o at D.No. 6/131-B, Sankarapuram, Kadapa .

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.3,27,927/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble
Deputy Registrar of Chits,
O/o District Registrar,
Registrar & Stamps Department,
Budda Township,
Kadapa.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.120/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Nagoori Babaiah - Opponents

Opponent No.1,2, 3 &4 కు నోటీసు

1) Nagoori Babaiah S/o N. Bala Veeraiah, aged 41 years, Hindu, R/o D.No. 4/17, Chintakommadinne, Kadapa, Kadapa Dist.

2) Shaik Sardar S/o S. Hussain Saheb, aged 39 years, Muslim, R/o D.o. 7/146, KVK Staff Quarters, Mulavanka, C.K. Dinne Mandal, Kadapa, Working as Driver O/o Krishi Vigyan Kendra, ANGR Agri. University, Utukur, Kadapa.

3) Murathoti Lazar Ravi Kumar S/o M. Devasahayam, aged 45 years, Hindu, R/o at 2/11, Chemmumiahpeta, Kadapa, Working as Lineman, Divisional Engineer, Opeation, APSPDCL, Near Builtup Circle, Kadapa.

4) Pasupuleti Kanthamma W/o Late Subbarayudu, aged 57 years, Hindu, R/o at 5/109, Utukur, Chintakommadinne, Kadapa, Working as Attendar, O/o Agricultural Research Station, Utukur, Kadapa.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.3,05,623/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1,2, 3&4 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble
Deputy Registrar of Chits,
O/o District Registrar, Registrar & Stamps Department,
Budda Township, Kadapa.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.134/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Gokula Venkata Prasad - Opponents

Opponent No.1 కు నోటీసు

1) Gokula Venkata Prasad babu S/o G.Sreenivasulu, aged 39 years, Hindu, R/o at D.No. 89/169, C.M.R. palli, C.K. Dinne Mandal, Kadapa Dist.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.2,28,506/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble Deputy Registrar of Chits,
O/o District Registrar,
Registrar & Stamps Department,
Budda Township,
Kadapa.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.137/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Kakani Adilakshmi - Opponents

Opponent No.1 కు నోటీసు

1) Kakani Adilakshmi W/o K. Venkataiah, aged 59 years, Hindu, R/o at D.No. 54/62-5-2, Nabikota, Akkayapalli, Kadapa.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.5,77,700/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble Deputy Registrar of Chits,
O/o District Registrar,
Registrar & Stamps Department,
Budda Township,
Kadapa.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.122/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Peram Suresh Reddy - Opponents

Opponent No.1,3 &4 కు నోటీసు

1) Peram Suresh Reddy S/o P. Nageswar Reddy, aged 27 years, Hindu, R/o at D.No. 38/168-1-4, Ashok Nagar, Chinna Chowk, Kadapa, Kadapa Dist.

3) Konduru Rama Chandra Raju s/o K. Rama Raju aged 43 years, Hindu, R/o at D.No. 56/144-1, Shanthi Nagar, Akkayapalle, R.V. Nagar, Kadapa, Working as Junior Line Man, Divisional Engineer, Operation, APSPDCL, Kadapa.

4) Shaik Wahida begum W/o S. Abdul Salam aged 50 years, Muslim, R/at D.No. 14/705-3-23-5, Nakash Street, kadapa, Working as S.G. Teacher, MPP urdu School, Chapadu Mandal, Kadapa Dist.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.6,62,460/-లు రాబట్టుకొనుటకుగాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1,3 &4 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble
Deputy Registrar of Chits,
O/o District Registrar, Registrar & Stamps
Department, Budda Township,
Kadapa.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.136/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Kakani Venkata Sudhakar - Opponents

Opponent No.1 కు నోటీసు

1) Kakani Venkata Sudhakar S/o K. Venkataiah, aged 43 years, Hindu, R/o at D.No. 54/62-5-2, Nabikota, Akkayapalli, Kadapa.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.2,22,667/-లు రాబట్టుకొనుటకు గాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble Deputy Registrar of Chits,
O/o District Registrar,
Registrar & Stamps Department,
Budda Township,
Kadapa.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గనులు మరియు భూగర్భ శాఖ
జిల్లా స్థాయి ఇసుక కమిటీ, వైఎస్ఆర్ కడపజిల్లా.

షార్ట్ టెండర్ నోటిఫికేషన్ (1571/Sand/2024, dt.: 01-11-2024)

జిల్లా స్థాయి ఇసుక కమిటీ వారు వైఎస్ఆర్ కడపజిల్లా నందు క్రింది షెడ్యూలులో కనబరచిన ప్రాంతాలలో ఇసుక త్రవ్వకము (మాన్యువల్), ఇసుక రీచ్ నుండి డిపోలకు / స్టాక్ పాయింట్లకు ఇసుక త్రవ్వకమునకు ఒక టన్నుకు రవాణా (ట్రాక్టర్స్ మాత్రమే) చేయుటకు (GSTతో కలిపి) మరియు డిపో/స్టాక్ పాయింట్ నుండి లోడింగ్ చేయుటకు ఒక టన్ను **Rs.110/-** గాను నిర్ణయించడమైనది. ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్లు తమ యొక్క సీల్డ్ టెండర్లను తేది 02-11-2024 ఉదయం 10.30 గంటల నుండి తేది 11-11-2024 సాయంకాలము 05.00 గంటల వరకు గనుల మరియు భూగర్భ శాఖ అధికారి కార్యాలయము కలక్టరేట్ కడపనందు సమర్పించవలెను. ఈ సీల్డ్ టెండర్లను తేది 12-11-2024న ఉదయ 10.00 గంటల తరువాత జిల్లా స్థాయి ఇసుక కమిటి సభ్యుల సమక్షంలో తెరవబడును మరియు టెండర్లను ఖరారు చేయబడును. దీనికి సంబంధించి పూర్తి వివరముల కొరకు గనుల మరియు భూగర్భ శాఖ అధికారి కార్యాలయం, కడప వై.ఎస్.ఆర్. వారిని సంప్రదించగలరు. పూర్తి చేసిన సీల్డ్ టెండర్ దరఖాస్తులను గనులు మరియు భూగర్భ శాఖ వారి కార్యాలయము నందు ఏర్పాటు చేసిన బాక్స్ నందు వేయవలయును. ఈ టెండర్ వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారము జిల్లా స్థాయి ఇసుక కమిటీ సభ్యులకు కలదు. ఇతర టెండర్ పూర్తి వివరములు ఈ క్రింద తెలుపబడిన వెబ్‌సైట్ నుండి దరఖాస్తులు పొందగలరు.

వెబ్‌సైట్ : **Enlace : https://kadapa.ap.gov.in/notice.category/tenders/**

షెడ్యూలు

క్రమ సంఖ్య	ప్రదేశము పేరు & వివరములు	గ్రామం	మండలం	విస్తీర్ణం హెక్టార్లలో	ఇసుక త్రవ్వకములు చేయవలసిన పరిమాణము EC ప్రకారము (MTs.)
1.	తంగేడుపల్లి	తంగేడుపల్లి	వి.ఎన్.పల్లి	4.800	72000
2.	పైడికాల్వ	పైడికాల్వ	వల్లూరు	4.000	60000
3.	మాచనూరు	మాచనూరు	పెండ్లిమర్రి	4.800	72000
4.	బెడుదురు	బెడుదురు	కొండాపురం	4.000	60000
5.	కొండూరు	కొండూరు	పెండ్లిమర్రి	4.980	74700
6.	కొత్తగంగిరెడ్డిపల్లి	కొత్తగంగిరెడ్డిపల్లి	పెండ్లిమర్రి	4.800	72000
7.	విభురాపురం	విభురాపురం	కమలాపురం	4.500	67500
8.	నందిమండలం	నందిమండలం	పెండ్లిమర్రి	4.800	72000
				మొత్తము	5,50,200

గమనిక : ఇసుక త్రవ్వకము మరియు రవాణా చేయు పరిమాణము అనగా ఇ.సి. పొందిన ప్రదేశములో తాత్కాలికముగా అనుమతులు ఇచ్చిన ప్రకారం 16.10.2024 నుండి 15.11.2024 వరకు త్రవ్వకము మరియు రవాణా జరిగిన పరిమాణము మినహాయించి చేయవలసి ఉన్నది.

సం/- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ మరియు చైర్మన్ జిల్లా స్థాయి ఇసుక కమిటి
వైఎస్ఆర్ కడపజిల్లా

'కూటమి' హామీల్లో దీపం పథకం ఒకటి

● ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం ● టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి

కమలాపురం రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కూ టమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో దీపం పథకం ఒకటని, ఈ పథకం కింద సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనగర్‌కాలనీలో ఉన్న భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద దీపం 2.0 పథకాన్ని ఆర్డీఓ జాన్ ఎర్విన్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మరో పథకాన్ని ప్రారంభించిందన్నారు. దీపం గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇచ్చేందుకు పథకాన్ని ప్రారంభించిందన్నారు. లబ్ధిదారులు పూర్తి అమౌంటు చెల్లిస్తే కేంద్రం సబ్సిడీ ఇస్తుందన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా మీరు డబ్బు చెల్లించిన 48 గంటల్లోనే మీ ఖాతాలోకి మిగిలిన అ మౌంటు వస్తుందన్నారు. నాలుగు నెలలకు ఒక సిలిండర్ చొప్పున సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. డబ్బు కట్టించుకోకుండా గ్యాస్ సిలిండరు ఉచితంగా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తామన్నారు. కొంతమంది పనిగట్టుకుని ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని, ఏ పథకం సరిగా అమలు చేయడంలేదని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు. చంద్రబాబు నాయకత్వంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు శివరాంరెడ్డి, ఎంపీడీఓ జ్యోతి, నగర పంచాయతీ కమిషనర్ జగన్నాథం, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మార్పురి మేరి, టీడీపీ నాయకులు ఖాదర్ బాషా, వాసుదేవరెడ్డి, రాఘవరెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దివాకర్‌రెడ్డి, జంపాల నరసింహారెడ్డి, దాది రామయ్య, ప్రసాద్‌రెడ్డి, రాఘవరెడ్డి, వీఆర్వోలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఉచిత గ్యాస్: బీటెక్ రవి



లబ్ధిదారులకు సిలిండర్ అందిస్తున్న బీటెక్ రవి, ఆర్డీఓ

పులివెందుల టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాల హామీల్లో భాగంగా దీపం-2 పథకం అర్హులైన ప్రతి ఒక్కరికీ వర్తిస్తుందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి తెలిపారు. పులివెందుల పట్టణంలోని స్థానిక హెచ్‌పీ గ్యాస్ కార్యాలయం సమీపంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పులివెందుల పట్టణంలో పెండింగులో ఉన్న భూగర్భ డ్రైనేజీ, సిమెంటు రోడ్ల పనులు పూర్తి చేసేందుకు ఎంత నిధులు అవసరమవుతాయో కాంట్రాక్టర్లు తెలిపితే మంజూరు చేయిస్తామన్నారు. అంతకు ముందు ఆర్డీఓ భానుశ్రీ ఉచిత గ్యాస్ పథకం గురించి వివరించారు. ఈ పథకం రాకపోతే 1961 టోల్‌ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేయాలని ఆమె సూచించారు. ఈ పథకం ద్వారా పులివెందుల నియోజకవర్గంలో 64477 మందిని లబ్ధిదారులుగా గుర్తించామని పులివెందుల మండలానికి సంబంధించి 16147 మంది లబ్ధిదారులుగా గుర్తించామన్నారు.

నేడు ఘనంగా జరగనున్న నాతియా మెహఫిల్

కడప సెవెన్‌రోడ్స్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : నాతియా మెహఫిల్ కార్యక్రమాన్ని శనివారం రాత్రి కడప నగరంలోని ఇబ్రహీం ఖలీలుల్లా మస్జిద్ దగ్గర ఘనంగా నిర్వహిస్తున్నామని నాతీయ మెహఫిల్ కమిటీ సభ్యులు ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు మాట్లాడుతూ మొహ్మద్ ప్రవక్త గురించి నాతియా మెహఫిల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారతదేశంలోని ప్రముఖ నాత్ ఖాన్లు హైదరాబాదు నుంచి ఇమ్రాన్ ముస్తఫాహుసేనీ, ముంబై నుండి సల్మాన్ రజా అష్రఫీతో పాటు ఇతర రాష్టారల నుంచి పలువురు నాత్‌ఖాన్లు పాల్గొంటున్నారని తెలిపారు.

కుల గణాంకాల సేకరణకు తక్షణం నిర్ణయం తీసుకోవాలి

పులివెందుల రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాజ్యాంగపరమైన రిజర్వేషన్లు షెడ్యూల్ కులాల జనాభా నిష్పత్తి ప్రకారం రావడ లేదని ఈ విషయంపై ప్రభుత్వం కులగణాంకాల సేకరణకు తక్షణం నిర్ణయం తీసుకోవాలని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం పులివెందులలో జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్.కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. దండు వీరయ్య మాట్లాడుతూ 2011-2021 జనాభా లెక్కలు రాజకీయ పార్టీలు వారి ఓట్ల లబ్ది కోసమే చేసిన సర్వే కాబట్టి తమ వర్గాలకు ఎటువంటి లబ్ది చేకూరలేదన్నారు. త్వరలో కొత్త ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు. డప్పు, చర్మకారుల రాష్ట్రకన్వీనర్ నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.కృష్ణమూర్తి, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత భారతే బీజేపీ లక్ష్యం

వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వికసిత భారతే బీజేపీ లక్ష్యమని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్ తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం వేంపల్లెలో ఆయన ప్రారంభించారు. బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు రామచంద్రారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుష్మ, వాణిజ్య విభాగం అధ్యక్షుడు సుమన్, ప్రసాద్‌రెడ్డి, సునీల్‌కుమార్, ఈశ్వర్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

కరువు మండలాలు ప్రకటించాలి

వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఈసారి పంటలు ఏమాత్రం రైతులకు చేతికి రాలేదని, పూర్తినష్టం జరిగిందని, కరువు మండలాలుగా ప్రకటించాలని, రైతు విభాగ జిల్లా కార్యదర్శి మస్తాన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పత్తి, వేరుశనగ, కంది,మినుము, వరితదితర పంటలు దెబ్బతిన్నాయన్నారు. కరువు మండలాలుగా ప్రకటిస్తే ప్రభుత్వ పరిహారం అందుతుంది, రుణాల రీషెడ్యూల్ చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు.

వేసవి నుంచి నిరంతర నీటి సరఫరా

లింగాల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వచ్చే వేసవి నుంచి వాటర్ గ్రిడ్ ద్వారా పులివెందుల నియోజకవర్గానికి నిరంతరం తాగునీటి సరఫరా జరుగుతుందని కడప జడ్పీ సీఈఓ ఓబుళమ్మ అన్నారు. పార్నపల్లె వద్ద వాటర్ గ్రిడ్ పనులను ఆమె శుక్రవారం అధికారులతో కలిసి పరిశీలించారు.

యూసీఐఎల్‌లో క్రికెట్ ఫైనల్ మ్యాచ్

వేముల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎం.తుమ్మలపల్లె వద్ద నిర్మించిన యూసీఐఎల్‌లో డీఏఈ ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ జరిగింది. ఈ సందర్భంగా క్రికెట్ మ్యాచ్ నిర్వహించగా శుక్రవారం ఫైనల్‌మ్యాచ్ నిర్వహించారు. యూసీఐఎల్, స్పెషల్ పోలీస్ ఫోర్స్, అటామిక్ మినరల్ డైరెక్టరేట్‌లోని అనేక విభాగాల నుంచి మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. మైనింగ్ మావెరిక్స్ ఫైనల్ ట్రోఫీని గెలుచుకుంది. కింగ్స్ 11 జట్టు రెండవ స్థానం ట్రోఫీని గెలుచుకుంది. అనంతరం మొక్కలు నాటారు.

ట్రిపుల్‌ఐటీలో ఏక్తాదివస్

వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఇడుపులపాయ ట్రిపుల్‌ఐటీలో రాష్ట్రీయ ఏక్తాదివస్ దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. దేశ సమైక్యత, సమగ్రతకు ఎనలేని కృషిచేసిన వల్లభాయ్‌పటేల్ 149వ జయంతిని పురస్కరించుకొని డైరెక్టర్ కుమారస్వామి గుప్త ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆయన సేవలు కొనియాడారు. ఏఓ రవి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దీప్తి, సుబ్బరాయుడు, గోవర్దన్, అనిల్‌కుమార్, కోటేశ్వరి, ఇందుమతి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ డిప్యూటి రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్/ ఆర్బిట్రేటర్, కడప
DRK No.123/2023

M/s Viswapragathi Chit Funds Pvt. Ltd., Kadapa, Rep. by its Legal Manager - Disputant

Vs

1) Jonnadula Pallavi - Opponents

Opponent No.1,2 &4 కు నోటీసు

1) Jonnadula Pallavi W/o J. Venkata Subbaiah, aged 33 years, D.No. 7/1-9112, Gandhi Nagar, Telugu Ganga Road, Badvel, Kadapa Dist.

2) Jonnadula Bhagya Lakshmi D/o J. Surya Narayana aged 39 years, Hindu, R/o at Flat No. 205, 8th Road, Kadapa.

4) Mamilla Rampillaiahgari Chandra Sekhar s/o Mamilla Rampillaiahgari Chinna Venkata Subbaiah aged 40 years, Hindu, R/o at 1/99, Parvathipuram, Madhavaram, Kadapa Working as V.R.O., O/o Deputy Tahsildar Office, Kadapa.

డిస్ప్యూటెంట్ బాకీ మొత్తము రూ.3,01,521/-లు రాబట్టుకొనుటకుగాను మీపై దావా దాఖలు చేసిన డిస్ప్యూటెంట్‌లో Opponent 1,2 &4 అయిన మీరు తేది: 20.11.2024న ఉదయం 11.00 గంటలకు The Hon'ble Deputy Registrar of Chits, O/o District Registrar, Registrar & Stamps Department, Budda Township, Kadapa, నందు మీరు హాజరై ఎటువంటి అక్షేపణలు వున్న యెడల తెలుపు కొనవలెను. అట్లు లేని యెడల మీ పై దావా పరోక్షంగా తీర్మాణించబడును.

By Order of The Hon'ble Deputy
Registrar of Chits, O/o District Registrar,
Registrar & Stamps Department,
Budda Township,
Kadapa.

అమరుల త్యాగాలను స్మరించుకోవడం అందరి భాద్యత



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసు అధికారులు

కడప(క్రైం), నవంబరు1 (ఆంధ్రజ్యోతి): విధి నిర్వహనలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సంఘ విద్రోహశక్తుల చేతిలో ప్రాణాలు పోగొట్టుకున్న అమరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అదనపు ఎస్పీ ప్రకాష్‌బాబు అన్నారు. అక్టోబరు 21 నుంచి 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా గురువారం నగరంలో క్యాండిల్ ర్యాలీని నిర్వహించారు. క్యాండిల్ ర్యాలీని అదనపు ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ రమణయ్య, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు సురేష్, ఉపాధ్యక్షుడు శంకర్, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పునరంకితం కావాలి



జెండా ఆవిష్కరణలో బాదుల్లా తదితరులు

కడప సెవెన్‌రోడ్స్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల హక్కుల కోసం పునరంకితం కావాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ, రైల్వే గూడ్సు షెడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కేసీ బాదుల్లా పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ 105 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కడప రైల్వేస్టేషన్ ఆవరణంలో యూనియన్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.


సువర్ణాక్షరాలచరిత్ర గలది ఏఐటీయూసీ


దేశంలో కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోసం నిరంతరాయంగా పోరాటం చేసిన సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ చరిత్ర కలిగినది ఏఐటీయూసీ అని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సుభాషిణి కొనియాడారు. ఎర్రముక్కపల్లెలో జెండా ఆవిష్కరించి కేక్‌ను కట్ చేశారు.

ప్రభుత్వరంగ సంస్థల నిర్వీర్యం సహించం

కడప నాగరాజుపేట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : కార్మిక హక్కులను కాలరాస్తుంటే సహించేది లేదని ఏఐటీయూసీ అనుబంధ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రామలింగారెడ్డి, సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.మల్లిఖార్జునరెడ్డి హెచ్చరించారు.

ఉత్సాహంగా.. ఉల్లాసంగా దీపావళి





సీకేదిన్నె/వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): చింతకొమ్మదిన్నె మండలంలో దీపావళి సంబరాలు అంబరాన్నంటాయి. దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రజలు ఇళ్లను శుభ్రపరచుకుని దీపాలను వెలిగించారు. రాత్రి బాణసంచా కాల్చి కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దీపావళిని ఆనందంగా జరుపుకున్నారు.

ఇందిరమ్మ, పటేల్‌లు అందరికీ ఆదర్శం: తులసిరెడ్డి

వేంపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉక్కు మహిళ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఉక్కు మనిషి భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌లు అందరికీ ఆదర్శమని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికారప్రతినిధి తులసిరెడ్డి అన్నారు.ఇందిరాగాంధీ 49వ వర్ధంతి, పటేల్ 149వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

'పేదల పాలిటి పెన్నిధి ఇందిరమ్మ'

కడప కలెక్టరేట్, నవంబరు1(ఆంధ్రజ్యోతి): పేదల పాలిటి పెన్నిధి దివంగత ప్రధాని ఇందిరాగాంధీ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి కొనియాడారు. గురువారం ఇందిరాగాంధీ 40 వర్ధంతిని ఆ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

గొప్ప యోధుడు వల్లభాయ్‌పటేల్

కడప మారుతీనగర్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): భారతదేశ ఐక్యత కోసం పరితపించి శ్రమించిన గొప్ప పోరాట యోధుడు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి కె. మణికంఠ కొనియాడారు.గురువారం స్థానిక బాలాజీనగర్ నెహ్రూ యువ కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

రైతుల పంట పండింది

చక్రాయపేట, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఈ ఏడాది మండలంలో సాగుచేసిన వరి రైతుల పాలిట పంట పండింది అని చెప్పవచ్చు. శుక్రవారం వ్యవసాయాధికారి నవంత్‌బాబు ఆధ్వర్యంలో అద్దాలమర్రి వద్ద పంట కోత ప్రయోగం నిర్వహించగా ఎకరాకు 35 నుంచి 38బస్తాలు అవుతున్నట్లు ఆయన నిర్ధారించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువ అయినప్పటికి దిగుబడి బాగా రావడం సంతోషకరమన్నారు.

సంక్షిప్తం

నగరంలో పోలీస్ 30 యాక్టు అమలు

కడప(క్రైం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కడప నగరంలో నేటినుంచి 30 తేదీ వరకు పోలీస్ 30 యాక్టు అమలులో ఉంటుందని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. కావున ఎలాంటి సభలు, సమావేశాలు, బంద్‌లు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలకు 24 గంటల ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలన్నారు. కావున పోలీసులకు వివిధ పార్టీ నేతలు కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు సహకరించాలని కోరారు.

టీడీపీలో సభ్యత్వం ఎంతో మేలు

చెన్నూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీలో సభ్యత్వం తీసుకుంటే కుటుంబానికి ప్రయోజనం ఉంటుందని ఆ పార్టీ మండల కన్వీనరు కె.విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొండపేట, సరస్వతీనగర్‌లో టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. కొండపేట మాజీ సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, ఆర్.సుధాకర్‌రెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

వైవీయూలో...

కడప ఎడ్యుకేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వైవీయూలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ తిరుమలేశ్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు భరత్‌సింహా, అమృత్, అరవింద్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీ పరిశీలన

పెండ్లిమర్రి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెల్లటూరు గ్రామంలో పింఛన్ల పంపిణీని శుక్రవారం డీఆర్‌డీఏ పీడీ ఆనందనాయక్ పరిశీలించారు. పీడీ మాట్లాడుతూ ప్రభుత్వం 1వ తేదీన అర్హులైన లబ్దిదారులకు అందజేస్తుందన్నారు. అర్హులందరికీ పింఛన్లను అందిస్తారన్నారు.

'వైవీయూలో ఫీజులు తగ్గించాలి'

కడప ఎడ్యుకేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వైవీయూ పరిధిలో ఉన్న ప్రొద్దుటూరు ఇంజనీరింగ్ కళాశాల ఫీజులు తగ్గించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాహుల్ డిమాండ్ చేశారు. శుక్రవారం వైవీయూలో రిజిస్ట్రారుకు వినతిపత్రం అందించారు. నాయకులు మోహన్, ఉదయ్ పాల్గొన్నారు.

'టీచర్ల సమస్యలు పరిష్కరించాలి'

కడప ఎడ్యుకేషన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం డీఈఓ కార్యాలయంలో డీఈఓను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్‌బాషా, శ్రీనివాసరెడ్డి, నాయకులు భాస్కర్‌రెడ్డి, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, నారాయణ, రాజారాం పాల్గొన్నారు.

హజ్ యాత్ర సుగమం

కడప(వినాయక నగర్), నవంబరు1(ఆంధ్రజ్యోతి): గత ప్రభుత్వంలో హజ్ యాత్రికులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వంలో ప్రయాణాన్ని సుగమం చేశారని టీడీపీ రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు జిలానీబాషా పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీలకు ఇచ్చిన మాట ప్రకారం సీఎం సబ్సిడీని పెంచడం అభినందనీయమన్నారు.

సీపీఐ సీనియర్ నేత మృతి

కడప సెవెన్‌రోడ్స్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : సీపీఐ సీనియర్ నాయకులు కడప జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం డీహెచ్‌పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ బి.ఓబులయ్య (75) శుక్రవారం మృతి చెందారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామక్రిష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు జి.ఓబులేసు, జి.ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, నగరకార్యదర్శి ఎస్.వెంకటశివ సంతాపాన్ని తెలిపారు.

రేపు చలో విజయవాడ

ప్రొద్దుటూరు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణకోసం జమాఅతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో మూడో తేదీ ఆదివారం చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వక్ఫ్‌బోర్డు ఆస్తుల పరిరక్షణ బహిరంగ సభ కన్వీనర్ ఎస్.సలీం తెలిపారు. ఆదివారం సాయంత్రం 5 గంటలకు విజయవాడలోని కుమ్మరిపాళెం ఈద్గా మైదానంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమా అతే ఇస్లామి హింద్ సభ్యులు అబ్దుల్‌సమద్, షరీఫ్ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

బద్వేలు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని తొట్టిగారిపల్లె సచివాలయ పరిధిలో డ్రైడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: ఆయిల్ బాల్స్ ద్వారా దోమలను అదుపు చేయవచ్చని మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని టేకూరుపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో గ్రామ వార్డు సచివాలయ పరిధిలోని పోరుమామిళ్ల 1, 4 సచివాలయాల పరిధిలో ఫ్రైడే డ్రైడే నిర్వహించారు. హెల్త్ అసిస్టెంటు స్వామిరంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం




బద్వేలు, ప్రొద్దుటూరులో పొట్టిశ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఆర్యవైశ్య సంఘం నాయకులు

బద్వేలు, నవంబరు 1(ఆంధ్రజ్యోతి) : ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం బద్వేలు పట్టణంలో ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేవీ.సుబ్బారావు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు 56 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి తెలుగు ప్రజలకు ఆంధ్రరాష్ట్రం సాధించిన గొప్ప మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు చలమయ్య, శేఖర్, సురేష్, బద్వేలు గురుమూర్తి, నానబాల వెంకటేశ్వర్లు, ఆవాజ్ కమిటీ సభ్యుడు సత్తార్, తదితరులు పాల్గొన్నారు.



కలసపాడు.. పొట్టిశ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

కలసపాడు..: కలసపాడులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పొట్టిశ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు గొంట్ల రామాంజనేయులు, కలసపాడు అధ్యక్షుడు కామిశెట్టి సుదర్శన్, ఆర్యవైశ్య సంఘం నాయకులు మలిపెద్దు నాగరాజా, భవనాసి పూర్ణచంద్రరావు, గొంట్ల వెంకటసుబ్బయ్య, జాలాది సత్యనారాయణ, సుంకు సత్యనారాయణ, జాలాది నారాయణ, తుమ్మలపెంట శివకుమార్, చాటకొండ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు టౌన్..: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఆర్యవైశ్య సభ నిర్వాహకులు అమ్మవారిశాల నుంచి ర్యాలీగా వచ్చి లైట్‌పాళెంసెంటర్‌లో ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు , ఆర్యవైశ్య సభ సహాయ కార్యదర్శి మురికి సుబ్రమణ్యం, కోశాధికారి మిట్టా శంకర్, జొన్నలగడ్డ రామచంద్రప్రకాశ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభించిన ఎంపీ సీఎం రమేశ్



ప్రొద్దుటూరు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): స్థానిక సెయింట్‌జోసఫ్ ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ప్రారంభించారు. శుక్రవారం పాఠశాలలో తన సొంత నిధులు రూ.6.50 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేశ్ మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలను ఎప్పటికీ మరచిపోలేనని, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

పోరుమామిళ్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జూదమాడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి నుంచి రూ.3100 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ కొండారెడ్డి తెలిపారు. శుక్రవారం అగ్రహారం గ్రామంలో దాడులు చేయగా పేకాట ఆడుతూ పట్టుబడ్డారని వారిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

విచ్చలవిడిగా ఇసుక రవాణా

● ఉచిత ఇసుక పేరుతో దోపిడీ



జమ్మలమడుగు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు-ప్రొద్దుటూరు రోడ్డులో, కోవెలకుంట్ల, ఆళ్లగడ్డ వెళ్లే దారులు ఇసుక రవాణాకు అడ్డాగా మారింది. విచ్చలవిడిగా ఇసుక రవాణా జరుగుతోంది. మండలంలోని గొరిగెనూరు, దానవులపాడు, సుగుమంచిపల్లె శివారు ప్రాంతాల్లో పెన్నానది పరిసర ప్రాంతాలు ఇసుక రవాణా పెరిగింది. ప్రభుత్వం ఉచిత ఇసుక ప్రవేశపెట్టడం వలన అన్ని గ్రామాలకు చెందినవారు విచ్చలవిడిగా ఎక్కడ పడితే అక్కడ ఇసుక నింపుకుని తరలిస్తున్నారు. జమ్మలమడుగు, ప్రొద్దుటూరు రోడ్డు ఇసుక ట్రాక్టర్ల జోరు పెరిగిందని ప్రజలు వాపోతున్నారు. అలాగే జమ్మలమడుగు మండలంలోని పొన్నతోట, గూడుమస్తాన్‌వలి దర్గా సమీపాన మైలవరం మండలంలోని దొమ్మరనంద్యాల, మోరగుడి ప్రాంతాల్లో ఇసుక దోపిడీ పెరిగిందని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు వాపోతున్నారు. ఇలానే ఉంటే ఇసుక ఖాళీ అవుతుందని వాపోతున్నారు. అవసరం లేనివారు సైతం ఇక భవిష్యత్తులో ఇసుక దొరుకుతుందో లేదోనని ఖాళీప్రదేశాల్లో ఇసుకను డంప్‌లు చేసి స్టాక్ పెడుతున్నారని తెలుస్తోంది. కాగా ఇసుక ట్రాక్టర్ల వేగానికి గ్రామాల్లో నుంచి బయటికి రావాలంటేనే భయమేస్తోందని ఆయా గ్రామాల ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.

అమ్మవారికి కరెన్సీతో అలంకారం



పోరుమామిళ్ల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా పోరు మామిళ్లలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో గురువారం శ్రీలక్ష్మీదేవి అమ్మవారికి కరెన్సీ నోట్లతో అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని పూజలు చేశారు.

ప్రొద్దుటూరు టౌన్..: అమ్మవారిశాలలోదీపావళి పండుగ సందర్భంగా ధనలక్ష్మి పూజ నిర్వహించారు. అమ్మవారికి పూజలు, కరెన్సీ నోట్లతో సుందరంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సభ కార్యదర్శి మురికి నాగేశ్వరరావు, భక్తులు పాల్గొన్నారు.

హామీని నిలబెట్టుకున్న టీడీపీ




ప్రొద్దుటూరులో ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్న టీడీపీ నేతలు, గోపవరంలో మాట్లాడుతున్న రితేశ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): టీడీపీ ఎన్నికల సందర్భంగా మహిళ లకు ఇచ్చిన ఉచిత గ్యాస్‌సిలిండర్ల హామీని నిలబెట్టుకుందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య పేర్కొన్నారు. శుక్రవారం శ్రీనివాసనగర్ లో బాలాజీ ఇండేన్ గ్యాస్ ఏజన్సీ ఆవరణలో దీపం 2 పథకం క్రింద లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వండాడి గంగయ్య, సివిల్‌సప్లయ్ డీటీ మల్లికార్జున, మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవ రెడ్డి, ఆసం రఘురామిరెడ్డి, ఘంటశాల వెంకటేశ్వర్లు, జిలాన్ పాల్గొన్నారు.

గోపవరం..: పేదరిక నిర్మూలనే సీఎం నారా చంద్రబాబు లక్ష్యమని బద్వేలు టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త రితీష్‌రెడ్డి అన్నారు. గోపవరం మండలం శ్రీనివాసపురం లో శుక్రవారం దీపం-2 పథకం కార్యక్రమం ప్రారంభించారు. తహసీల్దారు త్రిభువన్‌రెడ్డి, ఎంపీడీవో రామ్‌నాథరెడ్డి, బొజ్జా రోశన్న, ఈవోపీఆర్డి షేక్ హసీనా, ఎంపీపీ ధనలక్ష్మి, వెంగల్‌రెడ్డి, రామ్మోహన్, కొండయ్య వేముల రవణయ్య,పల్లెం యల్లారెడ్డి, రమణా రెడ్డి, సుబ్బారెడ్డి, కార్యదర్శులు విజయకుమార్, శ్రీనివాసరెడ్డి, నిఖిత, వేమారెడ్డి పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఎన్నికల ముందు సీఎంచంద్రబాబు ఇచ్చిన హామీని నిలబెట్టుకుని మహిళలకు ఉచితంగా సిలిండర్లను అందేలా చేశారని పోరుమామిళ్ల సర్పంచ్ యనమల సుధాకర్ అన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలో సిలిండర్లను పోరు మామిళ్ల సర్పంచ్ సుధాకర్, డిప్యూటీ తహసీల్దారు కెజియా, బాషా ఇండేన్ గ్యాస్ నిర్వాహకురాలు సయ్యద్‌బీ బాషా, ఆర్‌ఐ సుధాకర్‌రెడ్డి ఉచితంగా సిలిండరును పంపిణీ చేశారు.

ఘనంగా ఆరాధన మహోత్సవాలు



అన్నప్రసాద వితరణ చేస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణ గీతాశ్రమంలో దేవదాయ శాఖ ఆధ్వర్యంలో నామా ఎరుకలయ్య, కమలాక్షమ్మ ఆరాధన మహోత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. వేణుగోపాలస్వామి, మళయాళస్వామి, నామా ఎరులకలయ్య, కమలాక్షమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వినియోగం జరిగింది.సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు గీతాశ్రమం ఈవో రామచంద్రాచార్యులు తెలిపారు. సురేష్,బాబురెడ్డి, దేవదాయ శాఖ సిబ్బంది విజయ్‌ప్రసాద్, వేదపాఠశాల విద్యార్థులు గీతాశ్రమంలోని విద్యాసంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

మహాసభలు జయప్రదం చేయండి

జమ్మలమడుగు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నవంబరు 19, 20 తేదీల్లో సీపీఎం పట్టణ మహాసభలు విజయవంతం చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి యేసుదాసు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు విజయ్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

జాబ్ మేళాలో 21 మందికి ఉద్యోగాలు

మైదుకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో 21 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభించాయి. జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యంలో పలు కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 57 మంది ఇంటర్వ్యూలకు హాజరుకాగా 21 మందిని ఎంపిక చేశారని కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి తెలిపారు.

ప్రొద్దుటూరు యువతులకు సివిల్స్‌లో ఉచిత శిక్షణ

ప్రొద్దుటూరు టౌన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీకి చెందిన ప్రముఖ సివిల్స్ కోచింగ్ సంస్థ డాక్టర్ లక్షుమయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో సివిల్స్‌పై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కోశాధికారి కోటా ఓబుళరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో డిగ్రీ చదివిన యువతుల కోసం అన్ని వసతులతో ఉచిత శిక్షణ అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ఆధ్వర్యంలో ఎస్‌కేఎస్‌సీ డిగ్రీ కళాశాలలో ఆదివారం ఉదయం 10 గంటలకు సివిల్‌సర్వీస్ పరీక్షలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు. అభ్యర్థులకు అర్హత పరీక్ష నిర్వహించి ఎంపికైనవారికి రెండు సంవత్సరాలపాటు ఉచిత శిక్షణ ఇస్తామని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ పరిధిలో డిగ్రీ పూర్తి చేసిన యువతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇతర వివరాలకు 9885609999, 9949332920 నంబరులో సంప్రదించాలని కోరారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని వినతి

జమ్మలమడుగు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అవినీతి అక్రమాలకు అండగా నిలిచిన పంచాయతీ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు మేకల ఓబులేసు కోరారు. శుక్రవారం జమ్మలమడుగు ఆర్డీవో కార్యాలయంలో డీటీ నిజాంకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గం పరిధిలో చౌటపల్లె పంచాయతీ శివారు ప్రాంతాల్లో గరుడాద్రినగర్‌లో సర్వే నంబరు 289సి లో అధికారులు తనిఖీలు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ముమ్మరంగా పింఛన్ల పంపిణీ

ప్రొద్దుటూరు రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు గ్రామీణ పరిధిలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అందించారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచి పంపిణీ చేశారు. మండల పరిధిలో 15 పంచాయతీల్లోని 25 సచివాలయాలు, 15 జీపీలలో మొత్తం 13,670 మంది పింఛన్‌లబ్ధిదారులు ఉన్నారని ఎంపీడీవో సూర్యనారాయణరెడ్డి తెలిపారు.

ప్రొద్దుటూరు..: పక్షవాతం వచ్చి మంచంలో పడ్డ వారికి 15,000 వేల పింఛనును తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా అమలు చేస్తోందని టీడీపీ మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దశెట్టిపల్లె పంచాయతీలోఅనారోగ్యంతో మంచంలోపడ్డ వ్యక్తికి రూ.15000 పింఛనును అందజేశారు.

మైదుకూరురూరల్..:మైదుకూరు మున్సిపాలిటీ,మండలంలో అధికారులు శుక్రవారం పింఛన్ల పంపిణీ చేపట్టారు. కానీ సర్వర్ బిజీగా ఉండటంతో మండలంలో 94.82 శాతం, మున్సిపాలిటీలో 90 శాతం అధికారులు పంపిణీ చేశారు. మిగతా పింఛన్లు శనివారం పంపిణీ చేయనున్నారు.

ఖాజీపేట..: మండల పరిధిలోని ప్రతి పంచాయతీలో ఉదయం 5.30 గంటలకే పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో దివిజ సంపతి అన్నారు. శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకంలో భాగంగా పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.